
బుధవారం 25 జూన్ 2025
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు








లోకేష్ చొరవ..
సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం!

5

# వరద జలాలే వాడతాం

- బనకచర్లపై రెండు రాష్ట్రాలకు వివరీకరించండి
- తెలంగాణకున్న అనుమానాలను నివృత్తి చేయాలి..
- అవసరమైతే కేంద్రంద్వారా సమావేశం ఏర్పాటు
- ప్రాజెక్టుపై దశలవారీగానే ముందుకెళ్దాం..
- మంత్రి మండలి భేటీలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- వివిధ అంశాలపై మంత్రులకు కీలక సూచనలు

2



## ఉద్యోగకల్పనే ధ్యేయంగా
# నైపుణ్య శిక్షణ

- యువతకు జాతీయ, అంతర్జాతీయ ప్లేస్‌మెంట్స్ కల్పించడమే లక్ష్యం
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన అజెండాగా పనిచేయాలి
- ఆధునిక సాంకేతికతకు తగ్గట్టుగా కొత్త కోర్సులు
- 'నైపుణ్యం' పోర్టల్‌తో సమగ్ర సమాచార అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాల నిర్వహణకు ఆదేశాలు

- వివరాలు 3 లో..

# ఆప్కాస్ వ్యవస్థ ప్రక్షాళనకు యాక్షన్ ప్లాన్

- అధికారులకు మంత్రుల బృందం ఆదేశం
- న్యాయ వివాదాలను పరిశీలించాలని స్పష్టీకరణ
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక వ్యవస్థపై మంత్రుల బృందం సమీక్ష
- పూర్తి అధ్యయనం తర్వాత వారంలో మరోసారి భేటీకి నిర్ణయం

4



# మరోసారి ల్యాండ్ పూలింగ్!



- అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు భూసమీకరణ
- రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో నిర్ణయాలు..
- పలు సంస్థలకు భూ కేటాయింపులు
- పురపాలకశాఖలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్
- మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటు
- టెన్నిస్ ఆటగాడు సాకేత్‌కు స్పోర్ట్స్ కోటాలో గ్రూప్-1 జాబ్
- శ్రీశైలం డ్యామ్, కాటన్ బ్యారేజీ సేఫ్టీకి రూ.350 కోట్లతో పనులు
- తెలుగు రాష్ట్రాల ప్రయోజనకారిగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు
- అమరావతిలో అన్ని హంగులతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం
- ఎస్ఐపీబీ సమావేశ ప్రతిపాదనలకు క్లియరెన్స్
- 4687 మినీ అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడ్
- మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు రూ.273.17 కోట్లు మంజూరు
- వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే

- వివరాలు 5 లో..

## ఎక్స్‌లో సామాన్యుడి పోస్ట్..
# తక్షణమే మంత్రి లోకేష్ రియాక్షన్

- బడిపిల్లలను రాజకీయ నిరసనలకు తీసుకెళ్లిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- అనుమతించిన ఎంఈవో, హెచ్‌ఎం
- తిరిగొస్తుండగా ప్రమాదంలో ఏడుగురు పిల్లలకు గాయాలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎక్స్‌లో ఒక వ్యక్తి పోస్ట్
- వెంటనే స్పందించిన మంత్రి లోకేష్
- నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దని రాజకీయ పార్టీలకు స్పష్టీకరణ
- లేదంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక

4



## పొగాకు రైతులకు
# అండగా ప్రభుత్వం

- మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు
- రైతుల ఖాతాల్లోకి 48 గంటల్లోపే నగదు జమ
- రూ.273 కోట్ల విడుదలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- తొలివిడతగా రూ.100 కోట్లు విడుదల
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

3



## జగన్‌రెడ్డి
# డైవర్షన్ పాలిటిక్స్

- అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు
- కారుతో తొక్కించి వెళ్లడం క్రూరత్వం
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

- వివరాలు 7 లో..

## ఆ ముగ్గురి చావుకు
# జగన్‌రెడ్డే కారకుడు

- సుపరిపాలనను అడ్డుకోవడమే ఆయన లక్ష్యం
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధ్వజం

- వివరాలు 8 లో..

# వరద జలాలే వాడతాం

- బనకచర్లపై రెండు రాష్ట్రాలకు విశదీకరించండి
- తెలంగాణకున్న అనుమానాలను నివృత్తి చేయాలి..
- అవసరమైతే కేంద్రంద్వారా సమావేశం ఏర్పాటు
- ప్రాజెక్టుపై దశలవారీగానే ముందుకెళ్దాం..
- మంత్రి మండలి భేటీలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- వివిధ అంశాలపై మంత్రులకు కీలక సూచనలు



అమరావతి (చైతన్య రథం): పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకున్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్టు పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టువల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదన్నారు. సచివాలయంలో మంగళవారం రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. ఇంకా అనుమతి లేని ప్రాజెక్టలను చాలా వాళ్లు కడుతున్నారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం -బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని సూచించారు. ఈ ప్రాజెక్టలు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చర్చించారు. సున్నితమైన పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. "పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై మన నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది" అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, విరాళాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

## మంత్రులకు కీలక సూచనలు..

ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమశాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటలవైపు రైతును ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని మంత్రులను నిలదీశారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వపరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. టెంపుల్ టూరిజంతోపాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈతరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఏడాది పాలనపై సమావేశాలు..

సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవదారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాస్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ప్లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

### బంగారు మనసుతో..

# బంగారు గాజుల విరాళం!

- రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం కోరుకున్న మహిళ
- రూ.లక్ష నగదునూ సీఎంకు అందించిన నన్నపనేని ఉదయలక్ష్మి
- రూ.50 వేలు విరాళమిచ్చిన మరో మహిళ వెలగపూడి చంద్రావతి



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి నిర్మాణానికి ఇద్దరు మహిళలు విరాళమిచ్చి తమ ఔదార్యం చాటుకున్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో భాగస్వాములవ్వాలనే మంచి ఆలోచనతో తమవంతు సాయమందించారు. సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబును కలిసిన తెనాలి, విజయవాడకు చెందిన ఇద్దరు మహిళలు 4 చేతిగాజులు, నగదును విరాళంగా ఇచ్చారు. తెనాలికి చెందిన నన్నపనేని ఉదయలక్ష్మి 36 గ్రాముల 546 మిల్లీగ్రాముల బంగారు గాజులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. నాలుగు బంగారు గాజులతోపాటు మరో రూ.1 లక్ష చెక్కును విరాళంగా అందించారు. రాజధాని నిర్మాణానికి ఈ మొత్తాన్ని వెచ్చించాలని కోరారు. అదేవిధంగా



విజయవాడకు చెందిన వెలగపూడి చంద్రావతి రూ.50వేలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వృద్ధులైన ఆ ఇద్దరు మహిళలు రాష్ట్రానికి మంచి రాజధాని ఉండాలని ఆకాంక్షతో విరాళమివ్వడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు. వీరి ఔదార్యం, ఉదారత ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

చైతన్యరథం

# ఉద్యోగకల్పనే ధ్యేయంగా నైపుణ్య శిక్షణ

- యువతకు జాతీయ, అంతర్జాతీయ ప్లేస్‌మెంట్స్ కల్పించడమే లక్ష్యం
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన అజెండాగా పనిచేయాలి
- ఆధునిక సాంకేతికతకు తగ్గట్టుగా కొత్త కోర్సులు
- 'నైపుణ్యం' పోర్టల్‌తో సమగ్ర సమాచార అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాల నిర్వహణకు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన కొత్త కోర్సులపై అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. మంగళవారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని నైపుణ్యం పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే యువతను కూడా నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేయించటం ద్వారా ఎక్కడెక్కడ ఉద్యోగావకాశాలు ఉన్నాయనే సమాచారం ఎప్పటికప్పుడు వారికి అందేలా చూడాలన్నారు. యువత తమ వివరాలు నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా వారి రెజ్యూమ్ రూపొందేలా పోర్టల్‌ను డిజైన్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్లమేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నామని.. వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఐటీ కోర్సులు చేసిన విద్యార్థుల నైపుణ్యాలను కూడా అంచనా వేయాలన్నారు. తద్వారా ఆయా సంస్థల అవసరాలు గుర్తించి నైపుణ్యం కలిగిన మానవ వనరుల్ని తక్షణం అందించేందుకు ఆస్కారం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నైపుణ్యాలను గుర్తించి ముందుగానే వారిని సిద్ధం చేయటంవల్ల ఉద్యోగావకాశాలు సులభంగా లభించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన నైపుణ్య గణనకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

### నైపుణ్యం పోర్టల్ ద్వారా సమగ్ర సమాచారం

స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రణాళికలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాలు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. 6వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకూ నైపుణ్యాభివృద్ధి కల్పించే అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే పదేళ్లను దృష్టిలో ఉంచుకుని యువతకు నైపుణ్యాన్ని పెంచాలన్నారు. విద్యా సంస్థలతో పరిశ్రమలను అనుసంధానించి.. నైపుణ్య శిక్షణ, ధృవీకరణ అంశాలపై కార్యాచరణ చేపట్టాలన్నారు. అయితే నేషనల్ స్కిల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణా ప్రమాణాలను నిర్ధారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధార్, అపార్ ఐడీలతో అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ అనుసంధానం చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 1,164 జాబ్‌మేళాలు నిర్వహించగా ఇప్పటివరకూ 61,991 మందికి ఉద్యోగాలు లభించినట్టు మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 74,834 మందికి ప్లేస్‌మెంట్లు వచ్చాయని తెలిపారు. మరోవైపు నైపుణ్యం పోర్టల్‌తో రిజిస్ట్రేషన్లు, శిక్షణ, సర్టిఫికేషన్, ప్లేస్మెంట్లతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, విదేశీ భాషల్లో శిక్షణ వరకూ వివరాలు పొందుపరుస్తున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఈ ఏడాదిలో ఒక్కో నియోజకవర్గంలో కనీసం 1,500 ఉద్యోగాలు కల్పించేలా జాబ్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే అన్ని పరిశ్రమలూ అప్రెంటిస్ షిప్ విధానాన్ని అమలు చేసేలా చూడాలని సీఎం స్పష్టంచేశారు. తరగతి గదుల్లో కాకుండా క్షేత్రస్థాయిలో నైపుణ్యం ఆర్జించేలా ఈ విధానం ఉపకరిస్తుందన్నారు. సాంకేతికపరమైన నైపుణ్యాలతో పాటు, సాఫ్ట్ స్కిల్స్ కూడా యువతకు అవసరమని సీఎం పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ గురించి గ్రామీణ యువతకు తెలిసేలా కోర్సుల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

### క్లస్టర్లవారీగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ

రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడుతున్నట్టు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి నివేదించారు. రాష్ట్రంలో ఐదు క్లస్టర్లలో నైపుణ్యాలు కల్పించేందుకు కార్యాచరణ చేపడుతున్నట్టు వెల్లడించారు. కృష్ణా- గుంటూరు క్లస్టర్‌లో వ్యవసాయం, టెక్స్‌టైల్ , ఫుడ్ ప్రాసెసింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్; అనంతపురం- కర్నూలు -కడప క్లస్టర్‌లో గ్రీన్ ఎనర్జీ, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో శిక్షణకు అవకాశాలు ఉన్నట్టు స్పష్టం చేశారు. శ్రీకాకుళం-విశాఖ క్లస్టర్‌లో మెడ్ టెక్, ఫార్మా, ఇంజినీరింగ్ రంగాల్లోనూ; చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం క్లస్టర్‌లో పోర్టులు, గ్రానైట్, ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ తదితర పరిశ్రమలు ఉన్నట్టు తెలిపారు. తూర్పు- పశ్చిమ గోదావరి క్లస్టర్‌లో ఆక్వా, పెట్రోలియం పరిశ్రమలకు సంబంధించి శిక్షణావకాశాలు ఉన్నట్టు వివరించారు. టోనీ బ్లెయిర్ ఫౌండేషన్‌తో కూడా నైపుణ్య శిక్షణ, ఉద్యోగాల కల్పనలో ఏపీ పనిచేస్తోందని మంత్రి లోకేష్ వివరించారు. ఐటీఐ, పాలిటెక్నిక్‌లో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు పారిశ్రామిక సంస్థలతో ఒప్పందం కుదిరిందని సమావేశంలో మంత్రి నారా లోకేష్ వివరించారు.

### గ్లోబల్ ప్లేస్మెంట్స్‌పై దృష్టి సారించాలి

నైపుణ్యాభివృద్ధి కల్పనను ప్రాధాన్యతగా తీసుకుని ఏపీ యువతకు గ్లోబల్ ప్లేస్‌మెంటే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జర్మనీ, యూరప్, ఇటలీ, సింగపూర్ సహా వేర్వేరు దేశాల్లో వైద్యారోగ్యం, నిర్మాణం, పర్యాటకం, ఐటీ, లాజిస్టిక్స్, ఉత్పత్తిరంగాల్లో ఉన్న విస్తృతమైన అవకాశాలు దక్కించుకునేందుకు విదేశీ భాషా నైపుణ్యాలను పెంచాల్సిందిగా సీఎం సూచించారు. ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ప్రత్యామ్నాయాలను పరిశీలించాలన్నారు. ఇంగ్లీష్ అండ్ ఫారెన్ ల్యాంగ్వేజెస్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం

- మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు
- రైతుల ఖాతాల్లోకి 48 గంటల్లోపే నగదు జమ
- రూ.273 కోట్ల విడుదలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- తొలివిడతగా రూ.100 కోట్లు విడుదల
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, రైతులకు 48 గంటల్లోపు నగదును జమ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతే రాజు నినాదాన్ని వాస్తవం చేసేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మంగళవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పొగాకు కొనుగోళ్లకు సంబంధించి 273కోట్ల రూపాయల విడుదలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తక్షణమే 100కోట్ల రూపాయలను విడుదలచేసిందని మంత్రి అచ్చెన్న వెల్లడించారు. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, కొనుగోలు కేంద్రాల వద్ద ఏ ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన పొగాకు మొత్తం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సీఎం యాప్‌లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుండగా,దీనిని 50మెట్రిక్ టన్నులకు పెంచేలా అధికారులు సన్నద్ధం అవ్వాలని సూచించారు. సీఎం యాప్‌లో ఇంకొల్లు, యద్దనపూడి,మార్టూరుకు చెందిన రైతులు సుమారు 3000 మంది రిజిస్టర్ అయ్యారని, వీరి కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మిగిలిన ప్రాంతాల్లోని పొగాకు రైతుల వివరాలను యాప్‌లో రిజిస్టర్ చేయాలని అధికారులకు సూచించారు. యాప్‌లో నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయిస్తున్నామన్నారు. రైతులు వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఒకవేళ వారు వారికి కేటాయించిన తేదీలో తీసుకురాపోతే వారికి మాన్యువల్‌గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని మార్క్ ఫెడ్ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. పొగాకు పంటకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా కూడా సీఎం చంద్రబాబు సూచన మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### దేశంలో మొట్టమొదటిసారిగా..

దేశంలోనే మొట్టమొదటిసారిగా పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రూ.273.17 కోట్ల నిధులు మంజూరుకు అంగీకరించి, ఆ మొత్తంలో తక్షణమే 100 కోట్లు నిధులు విడుదల చేసిందని తెలిపారు. వచ్చే సంవత్సరం జిల్లాలో ఎక్కడా కూడా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఆకర్షితులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పొగాకు తీసుకువచ్చి నిరభ్యంతరంగా పొగాకును అమ్ముకోవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా అచ్చెన్నాయుడుకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

## ఎక్స్‌లో సామాన్యుడి పోస్ట్..

# తక్షణమే మంత్రి లోకేష్ రియాక్షన్

- బడిపిల్లలను రాజకీయ నిరసనలకు తీసుకెళ్లిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- అనుమతించిన ఎంఈవో, హెచ్‌ఎం
- తిరిగొస్తుండగా ప్రమాదంలో ఏడుగురు పిల్లలకు గాయాలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎక్స్‌లో ఒక వ్యక్తి పోస్ట్
- వెంటనే స్పందించిన మంత్రి లోకేష్
- నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దని రాజకీయ పార్టీలకు స్పష్టీకరణ
- లేదంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక

అమరావతి (చైతన్యరథం): సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఎంతో చురుగ్గా ఉంటారు. ఎక్స్‌లో వచ్చే పోస్టులపై వెంటనే స్పందిస్తుంటారు. ఇప్పుడు తాజాగా ఓ సామాన్యుడు చేసిన పోస్ట్‌కు తక్షణం స్పందించారు. పార్వతీపురం జిల్లాలోని ఓ స్కూల్‌లో జరిగిన విషయాన్ని శ్యామ్ అనే వ్యక్తి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులను వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాజకీయ నిరసనకు తీసుకెళ్లారని.. తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులు గాయపడ్డారని మంత్రికి తెలిపారు శ్యామ్. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పోస్ట్‌పై వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. వైసీపీ మాజీ ఎమ్మెల్యే బడి పిల్లలను ధర్నాకు తీసుకెళ్లటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా దారుణం, నేరం. అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించా. పాఠశాలల్లో దురదృష్టకరమైన ఈ జోక్యం రాజకీయ పార్టీల నేతలు, అధికారులకు హెచ్చరిక కావాలి. ఏ రాజకీయ పార్టీ అయినా దయచేసి మీ స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తాం. అలాగే గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని కూడా మంత్రి లోకేష్ రీ పోస్ట్ చేశారు.

### శ్యామ్ పోస్ట్ ఇదే..

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు.. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌లో జరిగిన ఆందోళనకర సంఘటన గురించి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసనకు తీసుకెళ్లారు. షాకింగ్‌గా.. ఎంఈవో, హెచ్‌ఎం కూడా ఈ రాజకీయ నిరసనకు విద్యార్థులను అనుమతించారు. తిరిగి వస్తుండగా జరిగిన ఒక



దుర్ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడి ఆసుపత్రిలో చేరారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఎంఈవో, హెచ్‌ఎం బాధ్యతారహిత ప్రవర్తనపై తీవ్ర ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల భద్రతను ఫణంగా పెట్టి, స్కూల్ సమయంలో రాజకీయ నిరసనకు అనుమతించడం చట్ట విరుద్ధం. ఈ సంఘటనపై వెంటనే విచారణ జరిపి బాధ్యులైన ఎంఈవో, హెచ్‌ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించలేం. త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాను' అంటూ శ్యామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నేడు మచిలీపట్నంలో మంత్రి లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పర్యటించనున్నారు. ఉదయం 10గం.లకు మచిలీపట్నం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించే ఉత్తమ కార్యకర్తలు, నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గం.లకు కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

**- విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): ఇంజనీరింగ్, ఫార్మసీలో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ పీజీఈసెట్-2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ 'ఎక్స్' వేదికగా మంగళవారం విడుదల చేశారు. ఇంజినీరింగ్, ఫార్మసీకి సంబంధించి 13 సబ్జెక్టుల్లో నిర్వహించిన ఈ పరీక్షలో 93.55శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. మొత్తంగా 14,231 మంది ఈ పరీక్షకు నమోదు చేసుకోగా.. 11,244 మంది అర్హత సాధించారన్నారు. వీరిలో 5491మంది (92.58 శాతం) బాలురు కాగా..



5753 మంది (94.50 శాతం) బాలికలు ఉన్నట్లు పేర్కొన్నారు. ర్యాంక్ కార్డులను ఆన్‌లైన్‌లో https://https://cets.apsche.ap.gov.in/PGECET ద్వారా,మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.


## సింగయ్య మృతి కేసు..

# ఏ-2 జగన్‌కు నోటీసులు

అమరావతి(చైతన్యరథం): సింగయ్య మృతి కేసులో జగన్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో జగన్‌ను ఏ2గా చేర్చటంతో నల్లపాడు పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయ కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి నోటీసులు తీసుకున్నారు. దళితుడు సింగయ్యను తొక్కి చంపేసిన కేసులో జగన్‌మోహన్‌రెడ్డి ఉపయోగించిన బుల్లెట్ ప్రూఫ్ కారును పోలీసులు సీజ్ చేశారు. తాడేపల్లి ఇంట్లో ఉన్న ఏపీ డీహెచ్ 2349 వాహనాన్ని పోలీసులు సీజ్ చేసి తీసుకెళ్లారు.

ఇటీవల సత్తెనపల్లి పర్యటనకు వెళ్లేటప్పుడు జగన్ కారుకింద సింగయ్య పడ్డారు. ఆయనను లాగి రోడ్డు పక్కన పడేసి అందరూ ఎవరి దారిన వారు పోయారు. పోలీసులకు వ్యూహాత్మకంగా తప్పుడు సమాచారం ఇచ్చి, వేరే వాహనం ఢీకొన్నదని చెప్పారు. పోలీసులు కూడా మీడియాకు అదే చెప్పారు. కానీ నాలుగు రోజుల తర్వాత వీడియోలు వెలుగులోకి వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి కూడా తన వాహనం కిందనే పడినట్లుగా అదే రోజు తెలిసిందని ట్వీట్ చేశారు. కానీ వీడియోలు బయటకు వచ్చే వరకూ ఆయన మాట్లాడలేదు. అప్పుడే ఆస్పత్రికి తీసుకెళ్లి ఉంటే సింగయ్య బతికి ఉండేవారన్న అభిప్రాయం ఉంది. అందుకే ఇలాంటి కేసుల్లో భారతీయ న్యాయ సంహిత ప్రకారం కఠినమైన సెక్షన్లు పెట్టారు. ఆయన నిబంధనలకు ఉల్లంఘించి ర్యాలీ చేశారు. తన వాహనం కింద పడి గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి కూడా తీసుకెళ్లకుండా నిర్లక్ష్యంగా వదిలేసి వెళ్లారు. ఇలా పలు సీరియస్ అభియోగాలు ఆయనపై ఉన్నాయి.

# ఆప్కాస్ వ్యవస్థ ప్రక్షాళనపై యాక్షన్ ప్లాన్



- అధికారులకు మంత్రుల బృందం ఆదేశం
- న్యాయ వివాదాలను పరిశీలించాలని స్పష్టీకరణ
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక వ్యవస్థపై మంత్రుల బృందం సమీక్ష
- పూర్తి అధ్యయనం తర్వాత వారంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): ఆప్కాస్ వ్యవస్థపై పూర్తి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రుల బృందం ఆదేశించింది. ఈ మేరకు సచివాలయం నాలుగు బ్లాక్‌లోని విద్యాశాఖ చాంబర్‌లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖ మంత్రి నారాయణతో కూడిన మంత్రుల బృందం మంగళవారం అధికారులతో మొదటిసారి సమావేశమయింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ (ఆప్కాస్) వ్యవస్థ గురించి సమగ్ర సమాచారాన్ని అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1,07,082 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని అధికారులు తెలిపారు. శాఖల వారీగా ఉద్యోగుల వివరాలను అధికారులు వివరించారు. మొత్తం ఉద్యోగుల్లో అత్యధికంగా స్వీపర్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు 28.89శాతం, అటెండర్లు 9.64శాతం, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 9.10శాతం మంది ఉన్నారు. 2020 నుంచి చేపట్టిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలపై అధికారులను మంత్రుల బృందం ఆరాతీసింది.

న్యాయవివాదాలను పరిశీలించాలని, ఆప్కాస్ వ్యవస్థ ప్రక్షాళనపై పూర్తి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. పూర్తి అధ్యయనం తర్వాత మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, ఎంఏయూడీ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి డీ రోనాల్డ్ రోస్, సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ, ఆప్కోస్ ఎండీ జీ వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు తోడుగా సీఎం చంద్రబాబు

- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోళ్లు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): రైతుకు కష్టం వస్తే అండగా నిలిచే నాయకుడు సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ నష్టపోయిన వాణిజ్య పంటల రైతుల్ని ఆదుకోలేదని చెప్పారు.



పొగాకు, మిర్చి, మామిడి, కోకో, తదితర పంటలు వేసి నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుందని చెప్పారు. ఒక్క పొగాకు రైతులకే రూ.273 కోట్ల ధరల స్థిరీకరణ నిధితో ప్రభుత్వం అండగా నిలిచిందని వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోళ్లు చేపట్టడం రైతుల పట్ల సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కోకో, మామిడి, మిర్చి రైతులకు కూడా ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# మరోసారి ల్యాండ్ పూలింగ్!

- అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు భూసమీకరణ
- రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో నిర్ణయాలు..
- పలు సంస్థలకు భూ కేటాయింపులు
- పురపాలకశాఖలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్
- మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటు
- టెన్నిస్ ఆటగాడు సాకేత్‌కు స్పోర్ట్స్ కోటాలో గ్రూప్-1 జాబ్
- శ్రీశైలం డ్యామ్, కాటన్ బ్యారేజీ సేఫ్టీకి రూ.350 కోట్లతో పనులు
- తెలుగు రాష్ట్రాల ప్రయోజనకారిగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు
- అమరావతిలో అన్ని హంగులతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం
- ఎస్ఐపీబీ సమావేశ ప్రతిపాదనలకు క్లియరెన్స్
- 4687 మినీ అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడ్
- మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు రూ.273.17 కోట్లు మంజూరు
- వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే




అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయించినట్టు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఏపీ మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు. ప్రపంచస్థాయి సంస్థలను, విద్యను, వైద్యాన్ని, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. యూనిఫార్మ్ ఫ్రేమ్ వర్కుతో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించిందన్నారు. ఎన్జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వాటర్ బాడీస్‌ను పరిరక్షించే విధంగా నిబంధనలను రూపొందించామన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ల్యాండ్ పూలింగ్ చేయాలనే నిర్ణయం తీసుకోవడంతోపాటు.. రైతులకు మెరుగైన ప్యాకేజీ అందించేలా కేబినెట్ నిర్ణయించిందన్నారు. అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తామని, సర్వే సమయంలో సరిహద్దులవద్ద సమస్యలు రాకుండా చూస్తామన్నారు. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స అందిస్తామని, గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తాం. టెండర్లు దక్కించుకున్న జీఏడీ, హెచ్‌ఓడీ టవర్లను ఎన్సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తాం. సీఆర్డీఏ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది" అని పార్థసారథి వివరించారు. ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలోని 64 బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల అప్‌గ్రేడ్, 40 టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పోస్టుల మంజూరీ కోరుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించిందన్నారు. అలాగే, రాష్ట్రంలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో రూ.447 లక్షల అంచనా వ్యయంతో 7 కొత్త అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడానికి; కుప్పం, ఏపీ హైకోర్టుల్లో ఇప్పటికే నిర్వహిస్తోన్న రెండు అన్న క్యాంటీన్ల ధృవీకరించేదుకు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భవన నిర్మాణ చట్టంలో నిబంధనల సవరిస్తూ, సులువుగా అనుమతులు వచ్చేలా కొన్ని సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సవరణ తెచ్చామని, దీంతో రాష్ట్రంలో నిర్మాణ రంగం మరింత ఊపు అందుకుంటుందని మంత్రి కొలుసు వివరించారు. రాష్ట్రానికి చెందిన టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్‌సాయి మైనేని 2014లో దక్షిణ కొరియాలోని ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాన్ని, పురుషుల డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించారు. అలాగే 2016, 2019లో జరిగిన ఆసియా క్రీడల్లో 2 స్వర్ణ పతకాలు, 2రజత పతకాలను సాధించారు. 15 అంతర్జాతీయ ఛాలెంజర్‌టైటిల్స్, 28 అంతర్జాతీయ ఫ్యూచర్ టైటిల్స్ సాధించిన సాకేత్ సాయి అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 2017లో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు ప్రదానం చేశారు. భారతదేశానికి, రాష్ట్రానికి క్రీడారంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా సాకేత్ సాయిని రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా నియమించాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఓకే చెప్పింది. టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం కల్పించేందుకు కేబినెట్ నిర్ణయించింది. తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీకీ ఉచితంగా బదిలీ చేసేందుకు రెవిన్యూ (భూములు) శాఖ రూపొందించిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. నెల్లూరు జిల్లా ముతుకూరు మండలం నెలటూరులో 5.04 ఎకరాల ప్రభుత్వ భూమిని విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాల కోసం సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు 1.13 కోట్ల చెల్లింపుపై బదిలీ చేయడానికి కేబినెట్ ఓకే చెప్పింది. అలాగే, శ్రీకాకుళం జిల్లా గూడెం గ్రామంలో 1.7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎస్ఏపీఎల్ పైప్‌లైన్ రిసీవింగ్ టెర్మినల్ కొత్త భవనం నిర్మాణానికి రూ.1.10 కోట్ల చెల్లింపుపై బదిలీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాంతం గండికోట వద్ద ఒబెరాయ్ (విల్లాస్) రిసార్ట్ అభివృద్ధి కోసం 50 ఎకరాలను ఏపీ టూరిజం అథారిటీకి ఉచితంగా బదిలీ చేసే ప్రతిపాదనకు మంత్రి మండలి అంగీకరించింది. కుప్పం నియోజకవర్గంలో 51 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులకు రూ.1422.15 లక్షలకు పరిపాలనా ఆమోదమిస్తూ మంత్రిమండలి ఆమోదించింది. దీనివల్ల ఆయా ప్రాంత రైతులకు లబ్ధి చేకూర్చేలా 1,6544.76 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుంది. శ్రీశైలం డ్యామ్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ సేఫ్టీ పనుల నిమిత్తం రూ.350 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదించింది.

రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్టు మంత్రి కొలుసు వెల్లడించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయన్న అంశంపై చర్చ జరిగిందని, అన్న క్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించినట్టు చెప్పారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారన్నారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేక పోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ.250 కోట్లు కేటాయించామన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నట్టు మంత్రి పార్థసారథి వివరించారు.

సాహసోపేత పర్యాటక కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్,రెన్యువల్,ఆపరేషనల్ మార్గదర్శకాలు-2025 ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్‌లోని వైవిధ్యమైన సహజ ప్రకృతి దృశ్యాలు, పొడవైన తీరప్రాంతం, నదులు, బ్యాక్ వాటర్స్, వైవిధ్యమైన భూభాగాలతో సహా జల క్రీడలు, ట్రెక్కింగ్, పారాగ్లైడింగ్, రివర్ రాఫ్టింగ్‌వంటి సాహస పర్యాటక కార్యకలాపాలకు అపారమైన అవకాశాలున్నాయి. ఈ అవకాశాలను నిర్మాణాత్మక పద్ధతిలో ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం అధికారిక మార్గదర్శకాలను రూపొందించింది. సాహస పర్యాటక రంగంద్వారా గ్రామీణ సమాజాలు, మహిళలు, యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశముంది. అదే సమయంలో చిన్న, మధ్యతరహా సంస్థలకు మద్దతివ్వడం ద్వారా వ్యవస్థాపకతనూ ప్రోత్సహిస్తుంది. ఈ మార్గదర్శకాలు సాహస పర్యాటక కార్యకలాపాలను సురక్షితంగా, పర్యావరణ అనుకూలంగా, సామాజిక-ఆర్థిక లాభాలను గరిష్టంగా అందించేలా నిర్వహించడానికి నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి. ఈ నిర్ణయం రాష్ట్రంలో సాహస పర్యాటకం ప్రోత్సాహం, ఏపీని అడ్వెంచర్ టూరిజం గమ్యస్థానంగా నిలుపుతాయని మంత్రిమండలి నిర్ధారించింది.

అలాగే, అమరావతిలో ఫోర్ స్టార్ లగ్జరీ హోటల్ అభివృద్ధికి, గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలు అందించడానికి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మండలి ఆమోదించింది.దీని ద్వారా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. అలాగే, పోలవరంలో ఫైవ్ స్టార్ లగ్జరీ రిసార్ట్ అభివృద్ధికి భూమి కేటాయింపు, మెగ్లాన్ లెజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ప్రోత్సాహకాలు అందించేందుకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలి చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి సాధ్యమవుతుందని మండలి చర్చించింది. అలాగే, తిరుపతిలో ఫైవ్‌స్టార్ హోటల్ అభివృద్ధి కోసం పావని హోటల్స్‌కు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగాభివృద్ధికై నిర్దేశించిన టూరిజం పాలసీ వేగవంతంగా అమలు జరపడంతో పాటు.. ఈ ప్రాంతంలో టూరిజం శాఖ ద్వారా 300 కొత్త ఉద్యోగావకాశాలు కలగనున్నాయి.

ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టాలని, విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాన్ని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఏపీ కల్చరల్ విభాగానికి బదిలీ చేయాలన్న ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. పెండింగ్ పనులను ఏపీ కల్చరల్ విభాగం ద్వారా నిధులిచ్చి పూర్తిచేయాలని, రాజధానిలో అమరావతిలో అన్ని హంగులతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 4687మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధానఅంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది. విశాఖ మధురవాడలో 22.19ఎకరాల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేస్తూ రూ.1582 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో ఈ 3 రోడ్లను ఎన్‌హెచ్ 16కు అనుసంధానించేందుకు రూ.682 కోట్ల టెండర్లు ఆమోదానికి పరిపాలన అనుమతినిచ్చింది. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కోసం రూ.273.17 కోట్లు మంజూరుకు పరిపాలన పరమైన అనుమతులకు మంత్రిమండలి ఓకే చేసింది. రాష్ట్రంలో 20 మిలియన్ టన్నుల పొగాకును రాష్ట్ర ప్రభుత్వం సేకరించాలని నిర్ణయిస్తూ.. వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయించింది.

## లోకేష్ చొరవ.. సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం!

- అంతర్జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుడికి సముచిత రీతిలో గుర్తింపు
- స్వర్ణపతక విజేత, అర్జున్ అవార్డీ సాకేత్‌ను విస్మరించిన గత ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ మైనేనిని మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవించింది. సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని మంగళవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశం నిర్ణయించింది.దక్షిణకొరియాలో జరిగిన2014 ఆసియా గేమ్స్‌లో సానియా మీర్జాతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో మన దేశానికి స్వర్ణపతకం సాధించిన సాకేత్.. గతంలోనే ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు అందుకున్నాడు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడైన సాకేత్ గౌరవార్థం ఆయనకు గ్రూప్ -1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. తనకు అర్హత ఉన్నా రాజకీయ కారణాలతో ఉద్యోగం ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారని సాకేత్ ఇటీవల మంత్రి లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశాడు. సాకేత్ మైనేని ట్రాక్‌రికార్డును పరిశీలించిన లోకేష్.. ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడారు. మంత్రి లోకేష్ చొరవతో సాకేత్ మైనేనికి గ్రూప్ -1 కేడర్ లో డిప్యూటీ కలెక్టర్ కేడర్ ఉద్యోగం ఇస్తూ మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో తీర్మానించారు. దీనిపై సాకేత్ మైనేని స్పందిస్తూ... మంత్రి లోకేష్ చొరవతో దీర్ఘకాలంగా తాను ఎదురు చూస్తున్న గుర్తింపు లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. తనకు లభించిన గుర్తింపు కేవలం వ్యక్తిగతమైనది కాదు, మన రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం, ప్రతి అథ్లెట్‌కు ప్రేరణగా నిలుస్తుందన్నారు.







సచివాలయంలోని తన ఛాంబర్‌లో

# సామాన్యులను కలిసిన మంత్రి లోకేష్

**- ప్రజల నుంచి వినతులు స్వీకరణ**

అమరావతి (చైతన్యరథం): కేబినెట్ భేటీ అనంతరం మంగళవారం సాయంత్రం సచివాలయం నాలుగో బ్లాక్‌లోని తన ఛాంబర్‌కు వచ్చిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్... తన కోసం వేచి ఉన్న సామాన్యులను కలిశారు. వివిధ సమస్యలపై తన ఛాంబర్‌కు వచ్చిన దాదాపు 150 మందిని కలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి వినతిని పరిశీలించిన మంత్రి లోకేష్.. త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో వారంతా సంతృప్తి వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు.













# టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 పోస్టు

- కేబినెట్ ఆమోదం హర్షణీయం
- శాప్ ఛైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు

విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ మైనేనికి రాష్ట్రప్రభుత్వం అరుదైన గౌరవాన్ని చేకూర్చిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. సాకేత్ మైనేనికి గ్రూపు-1 పోస్టును కేటాయిస్తూ కేబినేట్ సమావేశంలో ఆమోదించడం హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ క్రీడలు, క్రీడాకారుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. సాకేత్‌కు గ్రూప్-1 పోస్టును కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, మంత్రివర్గానికి శాప్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రూప్-1పోస్టును పొందిన సాకేత్ మైనేనికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆర్చరీ క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ అభినందన




విజయవాడ (చైతన్యరథం): ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ సింగపూర్‌లో జరిగిన ఆర్చరీ ఏషియా కప్ లెగ్-2 పోటీల్లో కాంపౌండ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారుడు టి.గణేష్ మణిరత్నం, అలాగే ఇండివిడ్యువల్, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారిణి బి.షణ్ముఖి నాగసాయి విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆర్చరీలో వారు సాధించిన పతకాలు, విజయాల గురించి వివరించారు. సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, దేశ ఖ్యాతిని విస్తృతం చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వోల్గా ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ కోచ్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానితుల్లో 8.55 శాతం మందికి కేన్సర్

- ముందుగానే గుర్తిస్తే అరికట్టవచ్చు
- ఆసుపత్రుల్లో సేవలపై డ్యాష్ బోర్డు
- ప్రజలకు అవగాహన కల్పించాలి
- వ్యాధి నిపుణుడు నోరి దత్తాత్రేయ
- రాష్ట్ర ప్రభుత్వ సర్వేపై అభినందన
- నివారణ, చికిత్సపై విస్తృత చర్చలు
- పాల్గొన్న మంత్రి సత్యకుమార్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కేన్సర్ అనుమానితుల్లో 8.55 శాతం మందికి ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మరో 3.88 శాతం మంది కేన్సర్ ముందస్తు దశలో ఉన్నారు. గత నవంబర్ నుంచి నేటి వరకు వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో ఈ ఫలితాలు వెల్లడయ్యాయి. క్షేత్ర స్థాయి సిబ్బంది కేన్సర్ అనుమానితులుగా గుర్తించిన 1367 మందికి రోగనిర్ధారణ పరీక్షలు చేయగా 170 మందికి (12.44 శాతం) వివిధ స్థాయిల్లో ఈ వ్యాధి సోకినట్లు వెల్లడైంది. వీరిలో 117 మందికి కేన్సర్ ప్రాణాంతక దశలో ఉండగా మరో 53 మందికి ఈ స్థాయికి ముందు దశలో ఉన్నట్లు సర్వేలో వెల్ల డైంది. రాష్ట్రంలో కేన్సర్ నివారణ, చికిత్సలకు సంబంధించి వివి ధ అంశాలపై అంతర్జాతీయ కేన్సర్ నిపుణుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నోరి దత్తాత్రేయ మంగళవారం సచివాలయంలో రెండు గంటల పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. కేన్సర్ వ్యాధి నివారణ దృష్ట్యా రాష్ట్రంలో ఈ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సర్వేను దత్తాత్రేయ అభినం దించారు. సర్వే తీరును, ఫలితాలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులతో వివరం గా చర్చించారు. సర్వేలో వెల్లడైన ఫలితాలు కేన్సర్ వ్యాప్తికి సంబంధించి దేశ ప్రమాణాల కంటే తక్కువగా ఉన్నాయని వీటి ని మరోసారి సరిచూసుకోవాలని సూచించారు.

### ప్రజల్లో అవగాహన కల్పించాలి

కేన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగు సమయంలో చికి త్సను అందిస్తే ప్రాణాంతకమైన ఈ వ్యాధిని అరికట్టవచ్చన్న విష యంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేన్సర్ చికిత్సకు ఉన్న సౌకర్యాలు, ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. కొన్ని ప్రధాన ఆసుపత్రులను కేన్సర్ హబ్ ఆసుపత్రులుగా అభివృద్ధి చేసి అన్ని ఏర్పాట్లు చేయాలని, ఆ సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

### రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రమాదకరమైన వ్యాధి నివారణ, చికిత్సపై నిర్దిష్ట సమాచా రంతో ప్రాంతీయ ప్రణాళికలు అవసరమని స్పష్టం చేశారు. వ్యాధి బారినపడ్డ వారి సమాచార సేకరణ అత్యవసరమని, ఈ దిశగా ప్రైవేటు ఆసుపత్రులకు తగు ఆదేశాలు జారీ చేయాలని తెలి పారు. విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి, టాటా ట్రస్ట్ ఆసుపత్రి, గుంటూరు, కర్నూలు, తిరుపతిలలోని ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రులను కేన్సర్ చికిత్సకు ప్రధాన హబ్ ఆసుపత్రు లుగా అభివృద్ధి చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న కేన్సర్ పరీక్షలు, చికిత్స సేవలు, ఇతర సమాచారంతో ఒక డ్యాష్ బోర్డును ఏర్పా టు చేయాలని దత్తాత్రేయ ప్రభుత్వానికి సూచించారు. అసంక్ర మణ వ్యాధుల సర్వే (ఎన్‌సీడీ 3.0)లో భాగంగా గత నవంబర్ నుంచి నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, సర్వైకల్ కేన్సర్‌పై సర్వే జరుగుతోంది.

## భవన నిర్మాణాల నిబంధనలు సరళతరం

**- రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ వెల్లడి**




అమరావతి (చైతన్యరథం): భవన నిర్మాణాల నిబంధనలు సరళతరం చేసే విధంగా పలు నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెల్పినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చిన్న భవనాలకు అనుమతులు, సెట్ బ్యాక్ విషయాల్లో వెసులుబాటు కల్పించి నట్లు తెలిపారు. గతంలో 5 అంతస్తులు, ఆపై అంత్తసుల భవనాలకు నిబంధనల ను చాలా సరళతరం చేశామని, అయితే ఇప్పుడు 5 అంతస్తుల్లోపు భవనాలకు కూడా నిబంధనలను సరళతరం చేశా మన్నారు. భవన నిర్మాణానికి 10 శాతం ఏరియాని తనఖా పెట్టి, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేసుకోవచ్చ ని, ప్రభుత్వ భూముల విషయంలో అఫి డవిట్ దాఖలు చేస్తే సరిపోతుందన్నారు. అన్ని సెట్ బ్యాక్స్ నియమాలకు అను గుణంగా ఉంటే,గ్రౌండు నుండి 3మీటర్ల పైబడిన భవనాలకు 1.5 మీటర్ల బాల్కనీ కి అనుమతిచ్చామన్నారు. అన్ని గృహ, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాల ను తప్పని సరి చేశామన్నారు. పరిశ్రమ లకు సంబంధించి నాన్ రెడ్ క్యాటగిరీలో 9 మీటర్లు, రెడ్ క్యాటగిరీలో 12 మీటర్ల రహదారులు ఉండాలన్నారు. అపార్టు మెంట్లలో రెండు బ్లాక్‌ల మధ్య దూరం సెట్ బ్యాక్ ప్రకారం ఉండాలన్నారు. సె క్యూరిటీ పోస్టు నిర్మాణానికి అధికారికం గా అనుమతి ఇచ్చామన్నారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ భవనానికి వెనుక వైపు ఉండాలన్నారు. రహదారుల విస్తర ణలో స్థలం కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తున్నామని, ఈ బాండ్‌తో అదే భవనంపై మరో అంతస్తు నిర్మించుకు నేందుకు అనుమతి అవసరం లేదన్నా రు. బిల్డర్లు, డెవలపర్ల లైసెన్సు మూడు సంవత్సరాలు ఉండే విధంగా అనుమ తించామన్నారు. 50 చ.మీ. విస్తీర్ణంలో నిర్మించే జీ, జీ ప్లస్ వన్ భవనాలకు కేవలం ఒక్క రూపాయి ఫీజు మాత్రమే చెల్లించి అనుమతి తీసుకోవచ్చన్నారు. అన్నదమ్ములకు సంబంధించి ముందు, వెనుక వచ్చే స్థలాలకు 100 చదరపు మీటర్ల స్థలానికి 2 మీటర్లు, 100 చదర పు మీటర్లు పైబడిన స్థలానికి 3.6 మీటర్లు దారి ఉంటే సరిపోతుందని మంత్రి నారాయణ తెలిపారు.

## టీడీపీతోనే బీసీల ఆత్మ గౌరవం పెంపు

**- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత**



అమరావతి (చైతన్యరథం): వెనుబడిన తరగతుల ఆత్మగౌరవం పెంపొందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలు గౌరవప్రదమైన జీవనం సాగించడానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తమ ఆత్మ గౌరవాన్ని పెంచేలా కుల ధ్రువీకరణ పత్రాల్లో భిక్షాటన చేసేవారు అనే పదాన్ని తొలగించటంపై దాసరి సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తంచేస్తూ మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను దాసరి రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు కలిశారు. ఇటీవల బీసీ-ఏ కేటగిరిలోని దాసరి సామాజిక వర్గానికి జారీచేసే కుల ధ్రువీకరణ పత్రంలో భిక్షాటన చేసేవారు అనే పదాన్ని తొలగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. అన్న ఎన్టీఆర్ నుండి ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడి వరకు టీడీపీ ప్రభుత్వాలు.. బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాయి, చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా బీసీల ఆత్మగౌరవానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా బీసీ-ఏ కేటగిరిలో ఉన్న దాసరి కులస్తుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేలా కుల ధ్రువీకరణ పత్రాల్లో మార్పులు చేశామన్నారు. దాసరి పక్కన బ్రాకెట్లో భిక్షాటన చేసేవారు అనే పదాన్ని రాసేవారని, ఆ పదాన్ని తొలగిస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని మంత్రి తెలిపారు. బీసీలు ఆత్మ గౌరవంతో జీవనం సాగించాలనేది సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా బీసీలకు 2025-26 బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు నిధులు కేటాయించారన్నారు. కుల వృత్తులకు అండగా నిలుస్తూ, రూ.1000 కోట్లతో ఆదరణ మూడో విడత పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అంతకుముందు దాసరి రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు మాట్లాడుతూ, తమ ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ భిక్షాటన చేసేవారు అనే పదం కుల ధ్రువీకరణ పత్రాల్లో నుంచి తొలగించడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీకి, సీఎం చంద్రబాబుకు తమ జీవితాంతం రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పీ రవి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్

- రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు
- కారుతో తొక్కించి వెళ్లడం క్రూరత్వం
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం(చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రవర్తనపై విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రానికి నాయకత్వం వహించి న వ్యక్తిగా జగన్‌కు మానవత్వం, బాధ్యత వంటి విలువలు కనిపించకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదం లో వైసీపీ కార్యకర్త సింగయ్య మృతిచెందిన తీరుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన సమయంలో సింగయ్య చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా జగన్ కనీసం స్పందించక పోవడం మానవతారాహిత్యానికి పరాకాష్టగా అభి వర్ణించారు. కారు కింద నిమ్మకాయను తొక్కినట్లు సింగయ్య తలపై కారు తొక్కించడం దారుణమన్నారు. జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిప డ్డాడు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో అద్భుతమైన పాలన కొనసాగుతుందని పేర్కొన్నా రు. చట్టాన్ని ఉల్లంఘించి రెంటపాళ్లకు పర్యటనకు వెళ్లడం వల్ల ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకర మన్నారు. డ్రైవర్‌ను ఉపయోగించి కుట్రపూరితంగా హింసాత్మక ఘటనకు పాల్పడ్డాడు. నేరస్తుడి నాయకత్వంలో పనిచేసే వైసీపీ క్యాడర్ ఆలోచించాలని సూచించారు. జగన్ గతంలో 2014-19లోనూ విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక సదస్సును అడ్డుకునేందుకు ప్రయత్నించారు..ఇప్పుడు కూడా అదే ధోరణి తో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

# ప్రజారోగ్యం కోసం పరితపించిన ముఖ్యమంత్రి

- నరుకుడు బాటలో ప్రతిపక్ష రప్పారెడ్డి
- విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు తేడా గమనించాలన్న మంత్రి సత్యకుమార్

అమరావతి (చైతన్యరథం): గత నెలరోజులుగా రాష్ట్రంలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నరుకుడు వైఖరిపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ఎదురైన భారీ ప్రజా వ్యతిరేకతతో మైండ్ బ్లాకై గంగమ్మ జాతరలో పొట్టేళ్ల తలలు తెగే విధంగా మళ్లీ అధికారంలో కొస్తే ప్రత్యర్థులు, ప్రజల తలలు తెగ్గోస్తామంటూ నరుకుడు భాష మాట్లాడి రప్పా రెడ్డిగా జగన్ రెడ్డి మిగిలిపోయారని మంత్రి ఎద్దేవా చేశారు.

## ఎవరు ప్రజల కోసం?

గత నెల రోజులకు పైగా రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదియోగి పతంజలి రూపొందించిన యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలూ శ్రమించి విజయం సాధించారని...దీనికి భిన్నంగా 11 మంది ఎమ్మెల్యేలతో కూడిన ప్రతిపక్షానికి నాయకుడిగా చెప్పుకునే జగన్ రెడ్డి తన మాటలు, చేతలతో రప్పారెడ్డిగా తన నైజాన్ని ఆవిష్కరించుకున్నారని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. నభూతో...నభవిష్యతి అన్నరీతిలో విజయవంతమైన యోగాంధ్ర కార్యక్రమాన్ని సొంత మాధ్యమాల ద్వారా తక్కువచేసి చూపడానికి రప్పారెడ్డి దిగజారి తన వికృత మానసికతను, ప్రజా వ్యతిరేకతను వెల్లడించుకున్నారని మంత్రి తప్పుబట్టారు.

రౌడీ షీటర్లను పరామర్శించడానికి జగన్ రెడ్డి చేసిన తెనాలి పర్యటన, బెట్టింగుల్లో సర్వస్వం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న తన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పలకరించడానికంటూ ఆయన చేసిన రెంటపాళ్ల పర్యటన, ఆ సందర్భంగా జరిగిన ఘటనల పట్ల ఆయన స్పందించిన తీరు జగన్ రెడ్డిలోని రప్పారెడ్డిని ప్రజల ముందుంచాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. నా కార్యకర్తను నేను చంపుకుంటే మీకెందుకు బాధ...చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10




లక్షలిచ్చాను...ఇంతకంటే ఏంకావాలి అంటూ రప్పారెడ్డి మాట్లాడిన తీరు ఆయన కర్కశత్వానికి, అమానవీయతకు అద్దం పట్టిందని మంత్రి ఆక్షేపించారు.

తాను ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద పడి సింగయ్య అసువులు బాసిన ఘటనపై కనీసం విచారం కూడా వ్యక్తం చేయని హంతకుడు జగన్ రెడ్డి అని మంత్రి దుయ్యబట్టారు. తన వాహనం కింద పడి తీవ్రంగా గాయపడిన దళితుడిని ముళ్లపొదల్లోకి లాగి పడేసి చిరునవ్వులు చిందిస్తూ జేజేలు కొట్టించుకుంటూ ముందుకు సాగిన జగన్ రెడ్డిలో రప్పారెడ్డి ఏ మేరకు ఆవహించి ఉన్నాడో ప్రజలకు తేటతెల్లమైందన్నారు.

రాష్ట్రంలో ప్రజా వినాశనం కోసం గతేడాది కాలంగా జరుగుతున్న ప్రయత్నాల రూపురేఖలు గత నెలరోజుల పరిణామాలతో మరింత స్పష్టంగా వెల్లడయ్యాయన్నారు. జగన్ రెడ్డి వాస్తవ మానసిక వికృతక్రీడను వెల్లడించింది. ఆయన వాడిన రప్పా...రప్పా భాష ఆయన సైకో స్వభావానికి అద్దం పట్టింది. తిరిగి అధికారంలోకొస్తే ప్రజల తలలు తెగిపడతాయి అని నిస్సిగ్గుగా, నిర్భీతితో మాట్లాడగలిగేది ఒక జగన్ రెడ్డి మాత్రమే. వివేకవంతులైన రాష్ట్ర ప్రజలు తమకోసం శ్రమించే వారెవరో...తమ వినాశనంపై సౌధాలు కట్టుకునేవారెవరో గ్రహిస్తారని మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



### ఆ ముగ్గురి చావుకు

# జగన్‌రెడ్డే కారకుడు

- తలలుతీసే ఆయనకు తాటికాయలంటే భయమా?
- సుపరిపాలనను అడ్డుకోవడమే ఆయన లక్ష్యం
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో దుష్ట పరిపాలన తో అరాచక శక్తులను పోషించిన జగన్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్రంలో సుపరిపాలనను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడని ఎమ్మె ల్యే జ్యోతుల నెహ్రూ తీవ్రంగా ఖండించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి తీరును దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా నడిపిస్తూ ప్రజల మన్ననలు పొందు తోంది.. ఓడిన జగన్ ఎప్పుడు బయటకు వచ్చినా విధ్వంసమే.. పొదిలిలో అరాచక శక్తులతో విధ్వంసం అందరూ చూశారు.. బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహాన్ని పెట్ట డం చరిత్రలో ఎక్కడా లేదు.. ఈ నెపంతో జగన్ ముగ్గురి ప్రాణా లు తీశాడని ఆరోపించారు. జగన్ వాహనం కింద వైసీపీ కార్య కర్త పడి మరణించినా కారు ఆపకుండా నిర్దాక్షిణ్యంగా వెళ్లిపో యాడు. అంబులెన్స్‌కు దారివ్వకపోవడం వల్ల మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.. కారు కింద పడిన విషయం తెలియ దని, డబ్బులు పంపానని జగన్ చెప్పడం హాస్యాస్పదం. డబ్బుల తో తప్పును కప్పిపుచ్చలేదని హితవుపలికారు. జగన్ లక్ష్యం అరాచక శక్తులతో రాష్ట్రం లో అల్లకల్లోలం సృష్టించి సుపరి పాలనను అడ్డుకోవడమే నని ఆరోపించారు. చంద్రబాబు సమర్థ వంతమైన పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని, జగన్ ఎన్ని కుట్రలు పన్నినా అధికారంలోకి రాలేడని హితవు పలికారు. కూటమి కార్యకర్తలు జగన్ బెదిరింపులకు భయపడ రని, ప్రజలు అతని కుట్రలను గమనిస్తున్నారని అన్నారు. జగన్ లా నియంతృత్వ విధానాలు అవలంబిం చడం లేదు. అయిన ప్పటికీ తనను నియంత్రిస్తున్నారని ఆయన చెప్పడం హాస్యాస్ప దంగా ఉందన్నారు.

# దొంగ అగ్రిమెంట్‌తో కానిస్టేబుల్ దందా




- బరోజా అండతో బెదిరింపులు
- భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): మాజీ వైసీపీ ఎమ్మెల్యే రోజా అండతో వైసీపీకి అనుకూలంగా ఉన్న మునికుమార్ అనే కానిస్టేబుల్ తమ పొలాన్ని వారికి నచ్చిన రేటుకు అమ్మలేదని దొంగ అగ్రిమెం ట్‌లతో తమను ఇబ్బంది పెడుతున్నాడని తిరుపతి జిల్లా వడమా లపేట మండలం సీతా రామపురం గ్రామానికి చెందిన డి.గుణశేఖర్ నాయుడు ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీ మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గుణశేఖర్‌నాయుడు సమస్యను వివరించి న్యాయం చేయాలని అభ్యర్థించారు.

– నందివెలుగు పైపుల రోడ్డులో గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించి ఇల్లు కట్టుకున్నా రని గుంటూరు జిల్లా గుంటూరు క్రిస్టియన్‌పేటకు చెందిన కను మూరి మరియమ్మ ఫిర్యాదు చేసింది.

– తాము రూ.7 లక్షలు పెట్టి ఇల్లు కొనుక్కోగా అమ్మిన వారు అదేరోజు మరొకరికి ఇంటిని మళ్లీ అమ్మి తమను మోసంచేశారని బాపట్ల జిల్లా బాపట్లకు చెందిన మాచర్ల సాంబదుర్గ ఫిర్యాదు చేశారు. తాము ఇచ్చిన డబ్బు అడిగితే తాము ఎవరో తెలియదని దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తమను మోసం చేసిన లక్ష్మి, ఆమె భర్తపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– గత ప్రభుత్వంలో తమ భూమికి పట్టా మంజూరు చేస్తామని చెప్పి వీఆర్వో, వీఆర్‌ఏలు రూ.45 వేలు తీసుకుని మోసం చేశారని చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండల కేంద్రానికి చెందిన షేక్ మస్తాన్ సాహెబ్ ఫిర్యాదు చేశారు. ఇద్దరిపై చర్య లు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.

– 2017-2018లో నీరు చెట్టులో భాగంగా తాము చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని అనంతపురంజిల్లా యల్లనూరు మండలం పి.ఎం.కొండాపురం గ్రామానికి చెందిన చల్లాచంద్రశేఖరనాయుడు అభ్యర్థించారు.

– తమ గ్రామంలో శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడుకు చెందిన షేక్ మీరావలి విజ్ఞప్తి చేశారు.

– షేక్ హుస్సేన్ అనే వ్యక్తి తమ వద్ద రూ.3 లక్షలు డబ్బులు తీసుకుని మరొకరి స్థలాన్ని తమ కు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడని ప్రకాశంజిల్లా కనిగిరికిచెందిన గుమ్మల చెన్నలక్ష్మి ఫిర్యాదు చేసిం ది.దొంగ రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నించగా డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు.

– గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వేలో తమకు తొమ్మిది సెంట్లు తగ్గించి మరొకరికి ఎక్కించారని ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన చలసాని శ్రీనివాసరావు తెలిపారు. దీన్ని సరిచేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తమ భూమికి సర్వే చేయకుండా గత ప్రభు త్వంలో వైసీపీకి చెందిన వ్యక్తులు అడ్డుపడ్డారని ప్రకాశంజిల్లా దర్శికి చెందిన షేక్ ఖాశీం సాహెబ్ వివరించారు. దయచేసి సర్వే చేసి తమ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.




# జగన్‌ను డిస్‌క్వాలిఫై చేయాలి

**• రాజకీయాల్లో జగన్ అనర్హుడు : గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ రాజకీయాల్లో ఉండడానికి అనర్హుడని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మంగళవారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ... జగన్ ఎప్పుడూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంటారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర సూపర్ సక్సెస్ అవడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడని మండిపడ్డారు. ఈ అంశాన్ని డైవర్షన్ చేసేందుకు పరామర్శల పేరుతో నాటకాలాడారని విమర్శించారు. పరామర్శల పేరుతో బల ప్రదర్శన చేశాడని ఫైర్ అయ్యారు. చనిపోయిన సింగయ్య మా పార్టీ వ్యక్తి, మీకేంటి బాధ అని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మానవత్వం ఉంటే ఇప్పటికైనా సింగయ్య ఇంటికి వెళ్లి మాట్లాడి క్షమాపణ చెప్పి ఉండేవారన్నారు. ఆస్తి కోసం చెల్లిని, తల్లిని ఎలా ఇబ్బంది పెట్టారో ప్రతి ఒక్కరూ చూశారని గంటా గుర్తు చేశారు. నేను ఎప్పుడైనా ఇబ్బంది పెట్టానా అంటూ ఇప్పుడు అమాయకంగా మాట్లాడుతున్న జగన్... నాడు చంద్రబాబుని, పవన్ కళ్యాణ్‌ను ఎలా అడ్డుకున్నారో అందరికీ గుర్తుందన్నారు గంటా. జగన్ మాటలు చూస్తుంటే దెయ్యాల వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 151 నుంచి 11కు ఎలా పడిపోయావో తెలుసుకోవాలని హితవుపలికారు. జగన్ తన ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 'జగన్... ఇవి ప్రమాదాలు కాదు.. నువ్వు చేసిన హత్యలు.. ఇలాంటి వ్యక్తులను డిస్‌క్వాలిఫై చేయాలి. అసెంబ్లీకి రాని వ్యక్తి, రాజీనామా చేయాలి' అని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# ఎంఎస్‌ఎంఈ పార్కును సందర్శించిన లోకం నాగమాధవి



విజయనగరం (చైతన్యరథం): నెల్లిమర్ల నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు ముందుకు వస్తే పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. మంగళవారం కొంగవానిపాలెం ఎంఎస్‌ఎంఈ పార్కును పారిశ్రామికవేత్తలు, ప్లాట్ యజమానులతో కలిసి ఆమె సందర్శించారు. పరిశ్రమలు స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. 'ఇన్వెస్ట్ ఇన్ నెల్లిమర్ల' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని.. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు, మార్గదర్శకాలను ఆమె వివరించి, పలు సందేహాలను నివృత్తి చేశారు.

# రసాభాసగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఏపీఐఐసీ కాలనీలోని జమాక్ అపార్టుమెంట్‌కు తాగునీరు అందించాలని టీడీపీ సభ్యులు నిరసన తెలియజేశారు. ఆ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నవారు టీడీపీకి అనుకూలంగా ఉన్నారనే ఉద్దేశంతో వైసీపీ అధికారపక్షం వారికి తాగునీరు అందించడం లేదని టీడీపీ సభ్యులు ఆరోపించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో వైసీపీ పాలక పక్షం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ క్రమంలో ఇరు పక్షాల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవిష్యత్తులో వీఎంసీ పరిధిలో ఖాళీగా ఉన్న పారిశుధ్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నా జగన్ బుకాయింపులు

**• సైకో మూకలతో రెచ్చగొట్టే ప్రయత్నం!**



రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా కూడా లేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భద్రతపై చేస్తున్న 'దొంగ ఏడుపులు', 'దొంగ రాజకీయాలు' ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నా, సైకో మూకలను వెంటపెట్టుకుని, నిత్యం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు జగన్. తన కారు కిందే తన కార్యకర్తను తొక్కించుకుంటూ వెళ్ళిన దారుణానికి సిగ్గుపడకుండా, ప్రభుత్వంపైనే తప్పుడు ఆరోపణలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ.

**ప్రొటోకాల్ ప్రకారం పటిష్ట భద్రత: ప్రభుత్వం వెల్లడించిన వాస్తవాలు!**

ప్రభుత్వం ప్రొటోకాల్ ప్రకారం జగన్‌కు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. జగన్ భద్రతా లెక్కలను సైతం వివరంగా వెల్లడించింది. రాప్తాడు, సత్తెనపల్లి, తెనాలి, పొదిలి, గుంటూరు మిర్చియార్డు, కడప, పులివెందుల, సత్యసాయి జిల్లాల్లో జగన్ పర్యటనలకు ఎలాంటి లోటు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేసిందని తెలిపింది. అడిషనల్ ఎస్పీ స్థాయి నుంచి హోంగార్డ్ వరకు వందలాది మంది పోలీస్ సిబ్బంది జగన్ పర్యటనలకు విధులు కేటాయించబడ్డారు.

**జగన్ పర్యటనలకు భారీ భద్రతా వలయం - కొన్ని ఉదాహరణలు:**

రాప్తాడు పర్యటనలో: 506 మంది పోలీస్ సిబ్బంది, ఐదు స్పెషల్ పార్టీ టీమ్‌లు, రెండు ఏపీఎస్పీ బెటాలియన్ టీమ్‌లను కేటాయించారు. సత్తెనపల్లి పర్యటనలో: 679 మంది పోలీస్ సిబ్బంది, 15 రోప్ పార్టీలతో పటిష్ట భద్రత కల్పించారు. గుంటూరు మిర్చియార్డు పర్యటనలో: 123 మంది పోలీసులు, రెండు రోప్ పార్టీలు భద్రతా విధుల్లో పాల్గొన్నారు. తెనాలి పర్యటనలో: 122 మంది పోలీసులు, రోప్ పార్టీలతో భద్రత కల్పించారు. పొదిలి పర్యటనలో: 156 మంది పోలీసులు, రోప్ పార్టీలతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. పులివెందులలోని ఇంటికి వెళ్లినా: 71 మంది పోలీస్ సిబ్బంది, రోప్ పార్టీలు కేటాయించారు. త్వరలో జగన్ చేపట్టబోయే నెల్లూరు పర్యటనకు కూడా: పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**"రప్పా రప్పా" వ్యాఖ్యలు - వైసీపీ సైకో మూకల ఆగడాలు!**



ఇక "రప్పా రప్పా" అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలను జగన్ సమర్థించడం, ఆయన అండతో సోషల్ మీడియాలో వైసీపీ మూకలు రెచ్చిపోవడం రాష్ట్రంలో శాంతిభద్రతలకు సవాల్ విసురుతోంది. ప్రభుత్వం సంయమనం పాటిస్తున్నప్పటికీ, ఈ 'సైకో బ్యాచ్' తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇస్తోంది. మొత్తంగా, భద్రతపై జగన్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి, రాజకీయ లబ్ధి పొందడానికే అని స్పష్టమవుతోంది. వాస్తవాలను దాచిపెట్టి, అనవసర రాద్ధాంతం చేయడమే జగన్ నైజంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జగన్‌రెడ్డిపై మరో కేసు నమోదు... మిర్చి రైతుల పరామర్శ పేరుతో నిబంధనలు అతిక్రమణ



గుంటూరు (చైతన్యరథం): మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు. మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం




ఇచ్ఛాపురం (చైతన్యరథం): రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఎంతోటూరు గ్రామంలో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత వైసీపీ పాలనలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్‌మేళాల ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహించడం ద్వారా నిరుద్యోగ సమస్యను నవారిస్తామని స్పష్టం చేశారు. 900 ఉద్యోగాల భార్తీలో భాగంగా 17 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా.. 832 మంది నిరుద్యోగ యువత హాజరుకాగా.. 281 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. కార్యక్రమంలో స్కిల్ డవలప్‌మెంట్ చైర్మన్ సాయికుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రాజుతోపాటు ఎస్‌వీ రమణ, రాజేంద్రప్రసాద్, శేఖర్, కామేష్, టీడీపీ నాయకులు పి.తవిటయ్య, ఎన్.కోటి, నందికి జాని, కొండా శంకర్, లీలారాణి, కొరాయి ధర్మరాజు పాల్గొన్నారు.

## బోగస్ ప్రచారాలను నమ్మకండి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

- మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంది
- ఆర్పిలకు నూతన ట్యాబ్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...




రాజమహేంద్రవరం (చైతన్యరథం): బోగస్ ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, మంచి ప్రభుత్వం ప్రజలకు మంచే చేస్తుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం గోరంట్ల కార్యాలయం నందు మెప్మా సంస్థ సీవోలు, ఆర్పీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత చైతన్యవంతంగా తెలియజేయాలని మహిళలకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం చిన్నాభిన్నం అయిపోయిందని ఆర్థిక వ్యవస్థలన్నీ గాడి తప్పయని తెలిపారు. అన్ని వ్యవస్థలను సరిచేస్తూ ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే మరోపక్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి పేరుతో విద్యార్థులను దగా చేసిందని, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ఒకరికి మాత్రమే 13 వేల రూపాయలు వేసిందని, ఈనాడు కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని, మరొక రెండు వేల రూపాయలను స్కూల్ అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రాబోయే రోజుల్లో శ్రీనిధి ద్వారా కొంత సొమ్మును చదువుకునే విద్యార్థులకు లోన్ అందించే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. సులభతరంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించేందుకు, ఈరోజు ప్రభుత్వం 33 వేల రూపాయల విలువ చేసే నూతన ట్యాబ్ ఫోన్లను అందిస్తుందని టెక్నాలజీని ఉపయోగించుకుంటూ, నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్పీలందరికీ నూతన ట్యాబ్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, పిల్లా తనూజా, మెప్మా సి.ఎం.ఎం రామలక్ష్మి, సి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు : మంత్రి సవిత



అమరావతి : రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఉద్యోగుల సమస్యలతో పాటు గురుకులాలు, బీసీ కార్పొరేషన్లలో ఉద్యోగుల సమస్యలను మంత్రి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసిందన్నారు. హక్కులు గళమెత్తిన ఉద్యోగులపై కేసులు బనాయించి, వేధింపులకు, బెదిరింపులకు గురిచేసిందన్నారు. చివరికి జీతాలు సైతం సరిగ్గా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం దారిమళ్లించిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు కీలకమని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై బనాయించిన అక్రమ కేసులను తొలగించడంతో పాటు బీసీ గురుకులాలతో పాటు కార్పొరేషన్ల ఉద్యోగుల రిటైర్ మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని అన్నారు. అంతకు ముందు మంత్రి సవితను ఏపీ ఎన్జీవో సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీసు అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మంగళవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలీసు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏదాది కాలంలో గుంటూరు నగరంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ త్వరలో కొత్తపేట పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి ప్రపోజల్స్ సిద్ధం చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపాలని, ఎక్కడైనా గంజాయిని ప్రోత్సహించినా సేవించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే తన సొంత నిధులు అందించి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్లకుండా చూడాలని, వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రోడ్ల పక్కన ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా ఉండే వాహనాలను నియంత్రించాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. లాడ్జిలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా ఆలకించాలని చెప్పారు. పోలీసులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయండి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రహదారి విస్తరణ పనుల పురోగతిపై మంగళవారం రాత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో రహదారి ఆక్రమణలు తొలగించిన భాగంలో రహదారి అంచులను డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్ లైన్లు ఏర్పాటు డివైడర్ల నిర్మాణం డివైడర్లపై పచ్చదనం ఏర్పాటు గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ రహదారిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ రహదారిపై మళ్ళీ ఆక్రమణలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్న ఆయన అత్యంత నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం నడిబొడ్డున ఉంటూ,విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఈ రహదారి అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం తహసిల్దార్ శివరావు, ఎంపీడీవో స్వర్ణలత, ఏఈలు దాసు, శ్రీహరి, సుజాత, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా



రాజమహేంద్రవరం (చైతన్యరథం): విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో రాజమండ్రి నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మెరిట్ విద్యార్థులకు విద్యోన్నతి పేరిట నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆనంద్ రీజన్సీ పందిరి ఫంక్షన్ హాలులో అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువనేత రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఏడాదిలోనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజమండ్రి నగర పాలక సంస్థ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. వారిలో 126 మంది 500కు పైగా మార్కులు సాధించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులకు తమ తరుపున మంచి బహుమతి ఇవ్వాలని భావించామని, వారందరికీ నగర పాలక సంస్థ తరుపున నగరంలోని ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా ఇంటర్మీడియట్ చదివే అవకాశం కల్పిస్తున్నామని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తాను మొదటి నుంచి చెబుతున్నట్లు భవిష్యత్తులో మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ బాగా పెరుగుతుందని, సీట్ల కోసం సిఫార్సు లెటర్లు ఇవ్వాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. నాలుగేళ్లలో ఇది జరిగి తీరుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, విద్యార్థుల చదువు పట్ల తీసుకుంటున్న శ్రద్ధ వల్ల ఇదంతా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన కొంతమంది విద్యార్థులకు ఇటీవల ప్రతిభ అవార్డులు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధనతో పాటు వారి చదువు పూర్తవగానే ఉద్యోగాలు కూడా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. విశాఖలో ఇప్పటికే టీసీఎస్ ఏర్పాటు చేస్తున్నారని, పదివేల మందికి ఉద్యోగాలు ఇస్తారని, త్వరలో కాగ్నిజెంట్ కూడా ఏర్పాటు కానుందని, దీని ద్వారా 8 వేల ఉద్యోగాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు ప్రతి జిల్లాలోను ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, వివిధ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు. తనవంతుగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామని, తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఏడాది అభివృద్ధిపై సుపరిపాలనలో తొలిఅడుగు పుస్తకావిష్కరణ

**●సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పించటమే ప్రధాన లక్ష్యం : ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏళ్లుగా పరిష్కారం కానీ రైల్వే పనులు పరిష్కరించటంతో పాటు ఎంపీగా ఏడాది పాలనలో ఎనిమిది ఆర్.వో.బిలు పట్టాలు ఎక్కించటం జరిగింది. రెండు మూడు నెలల్లో ఆర్.వో.బిలకు శంకుస్థాపన జరుగుతాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అమృత భారత స్టేషన్ పథకం కింద పదిహేను రోజుల్లో విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకి సంబంధించి 850 కోట్ల రూపాయాలతో టెండర్లు పిలవనుండటం తను సాధించిన అద్భుత విజయంగా భావిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు.

విజయవాడ పార్లమెంట్ ఎంపీగా కేశినేని శివనాథ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీగా తను ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో రూపొందించిన పుస్తకాన్ని టీడీపీ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపీగా ఏడాది పూర్తి చేసుకోవటం చాలా ఆనందంగా వుందన్నారు. ఎంపీ సీటు ఇచ్చి పార్లమెంట్‌కి పంపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్డీయే కూటమి నేతలు డిప్యూటీ సీఎం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది ప్రయాణంలో తనకి తోడుగా నిలిచిన పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, సేవా కార్యక్రమాల సమయం నుంచి అండగా నిలిచిన ప్రాతికేయు మిత్రులకు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీగా తొలిసారి కావటంతో అవగాహన పెంచుకోవటానికి, పరిస్థితులను అర్ధం చేసుకోవటానికి నెలన్నర సమయం పట్టిందన్నారు. అధికారులు, నాయకులతో కోఆర్డినేట్ చేసుకుంటూ అందరితో కలిసి ప్రయాణించటం ఆనందంగా వుందన్నారు. ఈ సంవత్సరం కాలంలో విజయవాడ నగరాభివృద్ధిపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. తనని నమ్మి గెలిపించిన ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని, ప్రజా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఆనందంగా తీసుకుంటానన్నారు. విజయవాడ పార్లమెంటు అభివృద్ధిలో విలువైన సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరించటంతోపాటు అమలు చేస్తానన్నారు. రాబోయే నాలుగేళ్ల ల్లో అభివృద్ధి ద్వారా తన పని తీరుతో ప్రజలు పెట్టిన నమ్మకాన్ని నిజం చేసి చూపిస్తానన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పుస్తకావిష్కరణలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణ, టీడీపీ సీనియర్ నాయకులు నరసింహాచౌదరి, హుడా మాజీ చైర్మన్ టి.ప్రేమనాథ్, టీడీపీ నాయకులు మాదిగాని గురునాథం, పీతా బుజ్జిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ

**●కోడెల స్టేడియంకు పూర్వవైభవం తీసుకొస్తాం**



నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలో సత్తెనపల్లి రోడ్లోని కోడెల శివప్రసాద్‌రావు స్టేడియం నందు స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. చీపురు పట్టి చెత్తను ఊడిచారు స్టేడియం ప్రాంగణంలోని గడ్డిని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వచ్ఛభరత్ స్వచ్ఛంద కార్యక్రమాల్లో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కోడెల స్టేడియంకు పూర్వవైభవం తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవ చేయడమని అధికారం అనుభవించడం కాదని విపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నా ఎజెండా ప్రజల సంక్షేమమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఒకరు పరామర్శకు వచ్చి ముగ్గురు చావులకు జగన్ కారకుడైయ్యాడు

**● వైసీపీ నాయకుడిపై మండిపడ్డ టీడీపీ నేతలు ఎంపీ లావు, ఎమ్మెల్యే కన్నా**



పల్నాడు (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ ప్రజాప్రతినిధులు మరోసారి మండిపడ్డారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో బెట్టింగ్ రాయుడి కుటుంబం పరామర్శకు వైఎస్ జగన్ రావడం సిగ్గుచేటని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. పరామర్శ పేరుతో వచ్చి.. అరాచకం సృష్టించాడంటూ జగన్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని రాజుపాలెం మండలం కొత్తూరులో టీడీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతోపాటు కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వైఎస్ జగన్ వల్లే వైసీపీ ఉప సర్పంచ్ నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. పరామర్శ పర్యటన పేరుతో తాజాగా ముగ్గురి మృతికి వైఎస్ జగన్ కారణమయ్యారని విమర్శించారు. మృతుల కుటుంబాలకు సమాధానం చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా కన్నా లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు.

రెంటపాళ్లలో పరామర్శ పేరుతో సత్తెనపల్లిలో వైఎస్ జగన్‌రెడ్డి అలజడి సృష్టించారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఆరోపించారు. అట్టహాసంగా వైఎస్ జగన్ చేసిన ర్యాలీ కారణంగా.. అంబులెన్స్ ఆలస్యం కావడంతో ఒకరు మృతి చెందారన్నారు. అలాగే మరో ఇద్దరు మృతి చెందారని వివరించారు. ఒకరు పరామర్శకు వచ్చి.. ముగ్గురు చావులకు కారణమయ్యారంటూ వైఎస్ జగన్‌పై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మండిపడ్డారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు వీరు శంకుస్థాపనలు చేశారు.

జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి మండలం రెంట్లపాళ్లలో వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం అతడి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అయితే ఈ పర్యటనకు వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. ఆ క్రమంలో ఏటుకూరు బైపాస్ వద్ద జగన్ ప్రయాణిస్తున్న కారు కింద సింగయ్య అనే వృద్ధుడు పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

అలాగే ఈ పర్యటనలో మరో వైసీపీ కార్యకర్త సైతం సొమ్మసిల్లి పడిపోయి.. మరణించాడు. ఇక ఈ పర్యటనకు వస్తున్న వైఎస్ జగన్‌ను చూసేందుకు రహదారిపైకి ప్రజలు భారీగా చేరుకున్నారు. అదే సమయంలో ఒంగోలులో తీవ్ర అనారోగ్యానికి గురైన టీడీపీ కార్యకర్తను అంబులెన్స్‌లో గుంటూరుకు అతడి కుటుంబ సభ్యులు తరలిస్తున్నారు. కానీ జగన్ పర్యటన కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో.. అంబులెన్స్ ముందుకు కదల్లేదు. దీంతో అతడు సైతం మరణించాడు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వం

**●అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 24వ డివిజన్ అంకమ్మ నగర్‌లోని అంగన్వాడీ స్కూల్ నందు నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి, కిట్లను పంపిణీ చేశారు. తొలుత ప్రీ స్కూల్ విద్యను ముగించుకొని వెళ్తున్న బాలలకు వినూత్నంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేను జరుపుకొని సర్టిఫికెట్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ స్కూల్లలో గ్యాస్ కొరతను అధిగమించేందుకు ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్), ఇతర సామాగ్రిని అందిస్తున్నదని, ఇందులో భాగంగా నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు 10వేలు విలువ చేసే వంట సామాగ్రిని అందజేయటం జరిగింది. అంగన్వాడీ స్కూళ్లలో మెరుగయిన వసతులు కల్పించటం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కృషి చేస్తున్నారని, అదేవిధముగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో లక్షలాది మంది తల్లులకు తల్లికి వందనం ద్వారా లబ్ది చేకూర్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, సరోజినీ, మేరీ, కార్పొరేటర్ అడకా పద్మావతి, రాజీవ్ ఆనంద్, చెంబేటి మణికుమారి, లామ్ నవమి, గాడిదపాటి కోటేశ్వరావు, కామినేని చంద్ర, ముత్తినేని రాజేష్, షేక్ బాబు, బుడే, తుమ్మల నాగేశ్వరావు, పఠాన్ ఇమ్రాన్, సైదా, సాల్మన్ రాజు, యాకోబు, మొవ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటన...

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం విద్యానగర్ మెయిన్ రోడ్‌లో ఈ నెల 26వ తేదీన సీఎం చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను నగరపాలక సంస్థ అధికారులతో కలిసి నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర సమీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులతో చర్చించారు. సీఎం పర్యటన వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని నాని సూచించారు.

## రాజ్ తెలుగు న్యూస్ ఛానల్‌పై చర్యలు తీసుకోండి

బాపట్ల (చైతన్యరథం) : నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్ తెలుగు న్యూస్ ఛానల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిట్టలవానిపాలెం మండలం చందోలు పోలీస్‌స్టేషన్‌లో యస్.ఐకి స్థానిక టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. బాపట్ల మండలం స్టువర్టుపురం పోలీస్ స్టేషన్‌లో యస్.ఐ బాగ్యరాజుకి టీడీపీ కార్యకర్తలు ఫిర్యాదు చస్త్రశారు.

# సర్వేపల్లిలో ఆగని కాకాణి అరాచకాలు

**శ్యాంరెడ్డిపై దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నాం, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చిన్నారి చెంచమ్మకు రూ. 10 వేల సాయం**

సర్వేపల్లి,(చైతన్యరథం): మాజీమంత్రి కాకాణి జైల్లో ఉన్నా సర్వేపల్లిలో వైసీపీ నేతలు చెలరేగిపోతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలోని పంటపాళెంలో ఎదనపర్తి శ్యాంరెడ్డిని గత ఆదివారం రాత్రి రాడ్లతో పొడిచారని ఆరోపించారు. ఇంట్లో ఉన్న వ్యక్తిని బయటకు పిలిచి దుర్మార్గానికి పాల్పడ్డారన్నారు. ఒక రాడ్ వెన్నుముక వరకు వెళ్లగా, మరొకపోటు ఊపిరి తిత్తుల వరకు వెళ్లిందని, పక్కటెముకలు విరిగిపోయాయని వివరించారు. గత 22వ తేదీ రాత్రి 9 గంటల తర్వాత ఈ దాడి జరిగిందని, వెంటనే అపోలో ఆస్పత్రికి తీసుకెళ్లగా వేకువజాము 2.30 గంటల వరకు వైద్యులు శ్రమించి శస్త్రచికిత్స చేశారన్నారు. బాధితుడు ఇంకా ఐసీయూలో ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడన్నారు. అధికారంలో లేకపోయినా వైసీపీ నాయకుల దురాగతాలు ఆగడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నా టీడీపీ నాయకులను కత్తులతో పొడుస్తున్నారని సోమిరెడ్డి పేర్కొన్నారు. కాకాణి గురించి వైసీపీ జిల్లా నాయకులేమో చాలా గొప్పగా చెప్పుకుంటూ స్టేట్మెంట్ల మీద స్టేట్మెంట్లు ఇచ్చుకుంటున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందకు భిన్నంగా దారుణంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో ఐదేళ్లు దుర్మార్గాలకు పాల్పడ్డారని ఇప్పుడు కూడా అదే విధంగా అరాచకాలు కొనసాగిస్తామంటే కుదరదని హెచ్చరించారు. శ్యాంరెడ్డిపై హత్యాప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. అంతిమంగా తాము న్యాయస్థానాలు, దేవుడు, ప్రజలనే నమ్ముతున్నామని సోమిరెడ్డి వెల్లడించారు.

**చిన్నారిపై బంధువుల ఘాతుకం అమానుషం**

నెల్లూరు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇందుకూరుపేట మండలం కుడితిపాళెం ఎస్టీ కాలనీకి చెందిన చిన్నారి చెంచమ్మను సోమిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సెల్ ఫోన్ విషయంలో గరిటె కాల్చి ముఖం, కాళ్లు, చేతులపై వాతలు పెట్టడం దుర్మార్గమన్నారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చెంచమ్మకు రూ.10 వేలు ఆర్థికసాయ అందించారు. చెంచమ్మపై అమానుషానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.








## నెల్లూరులో నెలాఖరు లోగా
# రొట్టెల పండుగ ఏర్పాట్లు పూర్తి

**వలంటీర్లుగా వందలాది టీడీపీ నేతలు కార్యకర్తలు**
**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని బారాషహీద్ దర్గాలో జరగనున్న రొట్టెల పండుగ ఏర్పాట్లను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షించి 30వ తేదీ లోపు ఏర్పాట్లు పూర్తిచేయాలని ముందుగా వచ్చే భక్తులకు సైతం ఎటువంటి అసౌకర్యం కలగకూడదని సూచించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రొట్టెల పండుగ కోసం చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని, ప్రతి సంవత్సరం పండగ ఎంత బాగా నిర్వహించినా గత ఏడాదికి మించి నిర్వహించాలన్న తపన ఉంటుందని తెలిపారు. అధికారులు మారుతుంటారు కాబట్టి వారిని సమీక్షించి అవసరాలు తెలియజేస్తుంటామని తెలిపారు.రొట్టెల పండుగ వల్ల ఇబ్బందులు సహజమేనని, అతిథి దేవోభవ అన్న సూక్తినీ గుర్తుంచుకొని ప్రజలందరూ సహకరించాలని కోరారు. తాను, మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వీపీఆర్, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిల సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని తెలిపారు. వందలాదిమంది నాయకులు కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేస్తున్నారని మంచి కార్యానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవ చేస్తున్న వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, జోన్ల వారీగా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని అధికారులు జోన్ల వారీగా విడిపోయి పనిచేస్తున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గాల కమిటీ సభ్యులను వాలంటీర్లను జోన్లవారీగా విభజించి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని తెలిపారు. జాఫర్ షరీఫ్, సాబీర్ ఖాన్, శంషుద్దీన్, సమీ హుస్సేనీ, అస్లాం, రియాజ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.



# బీసీ హాస్టల్ విద్యార్థులకు టీడీపీ నేతల పరామర్శ

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): స్థానిక బీసీ హాస్టల్‌లో మంగళవారం అల్పాహారం తీసుకున్న 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న 16 మంది విద్యార్థులను స్థానిక టీడీపీ నాయకులు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని ప్రతి విద్యార్థి వద్దకు వెళ్లి తెలుసుకున్నారు. ఉదయం అల్పాహారం ఏం పెట్టారు ఎందుకు జరిగింది అనే వివరాలను విద్యార్థుల ద్వారా ఆరా తీశారు. ఉదయం వారికి అల్పాహారంగా పులిసిపోయిన ఇడ్లీ చట్నీ ఇవ్వడం వల్ల వారికి ఫుడ్ పాయిజన్ అయిందని తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు ధైర్యం చెప్పి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడారు. అదేవిధంగా వారికి మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా డాక్టర్లకు సూచించిన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డి దశరదాచారి రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ తదితరులు ఉన్నారు.



# చెంచమ్మను వీపీఆర్‌ఎఫ్‌తో ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే ప్రశాంతి, నిందితులపై చట్టపర చర్యలకు ఆదేశం**

ఇందుకూరుపేట, (చైతన్యరథం): మండలంలోని కుడితిపాలెం గ్రామం కాకర్లదిబ్బలో చిత్రహింసలకు గురైన బాలిక చెంచమ్మను వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హామీ ఇచ్చారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారిని మంగళవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ చిన్నారి చెంచమ్మను దారుణంగా హింసించడం అమానుషమన్నారు. చెంచమ్మను చిత్రహింసలకు గురి చేసిన వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని డిఎస్పీని కోరామన్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టం చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారి కోలుకున్నాక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో చేర్పించి బాగోగులు చూస్తామన్నారు. ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షుడు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ సుధాకర్ రెడ్డి, కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, బొద్దుకూరు సుధాకర్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# స్ఫూర్తి నింపిన తొలి అడుగు


**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల వెల్లడి**

ఉదయగిరి, (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచే "సుపరిపాలనలో తొలి అడుగు" అమరావతి సభలో పాల్గొనడం గర్వంగా ఉందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన భారీ కార్యక్రమం అందరిలో స్ఫూర్తి నింపిందన్నారు. ఈ చారిత్రక సభలో తాను రాష్ట్ర స్థాయి నాయకులతో కలిసి పాల్గొనడం కొత్త ఉత్సాహం నింపిందన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా, సుశాసనాన్ని సాధించేందుకు మన ప్రభుత్వ దృక్పథం స్పష్టంగా ఈ సభ ద్వారా ప్రతిఫలించిందన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్న పాలనకు అంతా చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.



# వైభవంగా రామలింగేశ్వరుని కళ్యాణం

విడవలూరు, (చైతన్యరథం): రామరామతీర్థం ఆలయాన్ని ధార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం శ్రీకామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ఆమె ప్రత్యేక పూజలు చేశారు. శివపార్వతుల కళ్యాణోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఆమె చీర సారె సమర్పించారు. అనంతరం కన్నుల పండుగగా సాగిన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామతీర్థంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. సరిగ్గా ఏడాది క్రితం రామతీర్థం నుంచి తన ఎన్నికల ప్రచారం ప్రారంభించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెబుతాయన్నారు. పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులతో రామతీర్థం ప్రాంతంతో పాటు కోవూరు నియోజకవర్గం పరిశ్రమలు, పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్ విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి అడపాల శ్రీధర్ రెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# హంద్రీనీవా బాధిత రైతులకు న్యాయం చేస్తాం

**పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి రఘునాథరెడ్డి విజ్ఞప్తిపై నీటిపారుదలశాఖా మంత్రి నిమ్మల రామానాయుడి స్పందన**

పుట్టపర్తి, (చైతన్యరథం): హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 9 వ ప్యాకేజీలో ప్రధాన కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన పుట్టపర్తి ప్రాంతంలోని రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం త్వరగా మంజూరు చేసి నిర్వాహితులను ఆదుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రత్యేకంగా కలిసి కోరారు. విజయవాడలోని అమరావతి రాజధాని సచివాలయంలో మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రాంతంలో హంద్రీనీవా కాలువ కింద భూములు కోల్పోయిన రైతాంగ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పెద్ద కమ్మవారిపల్లి గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి 9వ ప్యాకేజీలో 2017వ సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 374 సర్వే నెంబర్లలో కొంతమంది రైతుల భూమిని కాలువ నిర్మాణం కోసం తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఇప్పటికీ 8సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి భూ పరిహారం చెల్లించలేదన్నారు. ఇదే సర్వే నెంబర్ 374 లో కొంతమంది రైతులకు ఒక ఎకరాకు 23 లక్షల చొప్పున పరిహారం మంజూరైనట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా భూమి కోల్పోయిన రైతులు మమ్మనేని వెంకటనారాయణ, ముమ్మనేని రామ్మోహన్, మరికొంతమంది రైతులకు మాత్రం ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని వారికి ప్రభుత్వం నుంచి భూ పరిహారం మంజూరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరారు. ఈ హంద్రీ నీవా కాలువ జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కేవలం 500 మీటర్ల పరిధిలోనే ఉంటుందని భూమి విలువ కూడా 2017తో పోల్చుకుంటే ఇప్పుడు భూమి ధరలు బాగా పెరిగాయని కాబట్టి ఆ ప్రకారం ప్రభుత్వం పరిశీలించి సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. మంత్రి నిమ్మల స్పందిస్తూ ఎమ్మెల్యే సింధూర రెడ్డి , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీసుకొచ్చిన సమస్య అత్యంత ప్రధానమైనదిగా భావించి ప్రభుత్వం ఆ రైతాంగాన్ని తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. హంద్రీ నీవా కాలువ కింద 9 వ ప్యాకేజీ లో రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ భూ పరిహారం పై జిల్లా అధికారులతో నివేదికలు తెప్పించుకొని తప్పకుండా పరిశీలిస్తామని త్వరలోనే ఆ రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడానికి గల కారణాల తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామన్నారు.





## కూటమితో కస్తూరిబాలకు కొత్త వెలుగులు

**అదనపు భవనాల నిర్మాణాలకు భారీగా నిధులు**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

రాప్తాడు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కస్తూరిబా విద్యాలయాలకు కొత్త వెలుగులు వస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలకు అదనపు భవనాల నిర్మాణానికి స్థలాన్ని ఆమె పరిశీలించారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలకు అనుకూలంగా ఉండే చోట భవనాలు ఉండాలన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని.. వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతముందు కస్తూరిబా పాఠశాలను ఆమె పూర్తి స్థాయిలో పరిశీలించారు. భోజనాలు, స్టోర్ వంటి వాటిని పరిశీలించి.. అక్కడ కొన్ని లోపాలకు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. ఆడ పిల్లలు అన్నివిషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు, మాయ మాటలు చెప్పే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమాత్రం అనుమానం వచ్చినా ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. దృష్టి చదువు మీద మాత్రమే ఉండాలన్నారు. పాఠశాలలో క్రీడల్ని కూడా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు, కురుగుంట, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి కస్తూరిబా పాఠశాలల్లో అదనపు భవనాల నిర్మాణాల కోసం ఒక్కొక్క పాఠశాలకు 1కోటి 25లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారన్నారు. ఈ అదనపు భవనాల నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకానికి వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యాలయాల్ని కూడా అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.

## రికార్డు స్థాయిలో రాఘవేంద్రుని ఆదాయం

**35 రోజుల్లో రూ. 5. 13 కోట్లని మఠం మేనేజరు వెల్లడి**

మంత్రాలయం, (చైతన్యరథం): కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠానికి రికార్డు స్థాయి ఆదాయం నమోదయింది. మే నెల చివరి నుండి ఈ నెల 22వ తేదీ వరకు 35 రోజుల హుండీల్లో భక్తులు సమర్పించిన ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ధనం రూపంలో 5. 13 కోట్ల రూపాయల లెక్క తేలింది. ఇంత భారీ స్థాయిలో ఆదాయం సమకూరడం ఇదే మొదటి సారని మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ తెలిపారు. ఇంకా చిల్లర నాణేల లెక్కింపు జరుగుతోందన్నారు. పూర్తి వివరాలను బుధవారం వెల్లడిస్తామని చెప్పారు. లెక్కించిన సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేశామని వెల్లడించారు.






**పార్లమెంట్ ఎస్టిమేట్ కమిటీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2వరోజు ముంబైలో జరుగుతున్న కాన్ఫరెన్స్‌లో కమిటీ మెంబర్ హోదాలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి**

## అనంత, కడపల మధ్య నాలుగు వరుసల రహదారి

**చొరవ చూపుతోన్న కూటమి ప్రభుత్వం**

**నిధులు విడుదల చేసిన కేంద్రం**

కడప, (చైతన్యరథం): కడప జిల్లాలోని కడప-అనంతపురం (ఎన్‌హెచ్-716) ప్రధాన మార్గం అభివృద్ధికి మార్గం సుగమమయింది. ఈ మార్గంలోని ముద్దనూరు నుంచి కడప వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులకు రవాణా, కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ రూ. 1,182 కోట్లు నిధులు కేటాయించింది. ఈ మార్గంలో 48 కిలో మీటర్ల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తైతే కడప-అనంతపురం, గుంతకల్లు మార్గంలో వాహనాల రాకపోకలు సాగించేందుకు వాహనదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి.



## ట్రిపుల్ ఐటీలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



దర్శి, (చైతన్యరథం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెంది విద్యార్థిని తన ప్రతిభతో ట్రిపుల్ ఐటి గడప తొక్కింది. పాఠశాలకు చెందిన రాజేశ్వరి పదవ తరగతిలో 578 మార్కులతో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**గ్రామ సభలో ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి**

తాడిపత్రి, (చైతన్యరథం): పెద్ద పప్పూరు మండలంలోని వరదాయపల్లి గ్రామంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మంగళవారం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజి సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సచివాలయ అధికారులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్‌ను తూలనాడితే తాటతీస్తాం

**అనంత డిప్యూటీ మేయర్ కొగటంపై టీడీపీ శ్రేణుల ఫైర్**

అనంతపురం, (చైతన్యరథం): విద్యా, ఐటీశాఖ మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డిపై టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి, అర్హత రెండు నీకు లేవంటూ చురకలంటించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పలు కార్పొరేషన్ల కార్పొరేషన్ల డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పోరుకు జనం రాకపోవడంతో కొందరు అమాయకులకు మాయ మాటలు చెప్పి తీసుకొచ్చారన్నారు. ఈ సభలో కొగటం మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడటాన్ని వారు తప్పుబట్టారు. మంత్రి లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ చేస్తే వైసీపీ నాయకులు రోడ్ల మీద తిరగలేరన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించే సూపర్ సిక్స్ పథకాలను ఎద్దేవా చేస్తున్నావంటే మిమ్మల్ని ఏమనాలన్నారు. జగన్‌కు జైలుకు వెళ్లడం కొత్త కాదంటున్నారని, ఆయనేం స్వతంత్ర సమరంలో పోరాటం చేసి జైలుకు వెళ్లలేదన్నారు. అనేక అవినీతి ఆరోపణల మీద జైలుకు వెళ్లాడని గుర్తు చేశారు. మరోసారి లోకేష్ గురించి మాట్లాడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. యువత పోరులో అసలు యువత ఎక్కడున్నారని ప్రశ్నించారు. జనం వారికి 11సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదని.. వారి భాషలో చేష్టలలో మార్పు రాలేదన్నారు. జగన్ పర్యటనకు మూడుకార్లకు అనుమతిస్తే మంది మార్బలంతో వెళ్లి సింగయ్యను చంపేశారన్నారు. ఇప్పుడు ఆకేసులో ఎక్కడ దొరుకుతానోనని అనారోగ్యం పేరుతో అజ్ఞాతంలోకి వెళ్లాడన్నారు. సంకెళ్లను పూలమాలగా భావిస్తామంటే జనం నవ్వుతారన్నారు. సూపర్ సిక్స్ గురించి మాట్లాడే మీకు గతంలో మీ నవరత్నాలను-నవరంధ్రాలుగా భావించారని మీకు తెలియదా అంటూ నిలదీశారు. బాలక్రిష్ణ ఇంట్లో జరిగిన విషయం గురించి మాట్లాడుతున్న మీరు బాబాయ్‌ని సొంత ఇంట్లో గొడ్డలి పోటు, తల్లి, చెల్లిని ఇంటి నుంచి పార్టీ నుంచి గెంటివేసిన దాని గురించి కూడా మాట్లాడాలన్నారు. మహిళా నేతలు మాట్లాడుతూ మీరు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టిపోతే లోకేష్ చొరవతో చెల్లించారన్నారు. మరోసారి లోకేష్ గురించి మాట్లాడితే తెలుగు మహిళలు దేహశుద్ధి చేసేందుకు కూడా వెనుకాడరని కొగటంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగు నాయకురాలు వడ్డే భవాని, టీడీపీ నాయకులు వాల్మీకి ఫణీంద్ర, నూర్, వెంగమ నాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# చందాదారులకు ఈపీఎఫ్ఓ శుభవార్త

## - ఆటో సెటిల్‌మెంట్ పరిమితి రూ.5 లక్షలకు పెంపు

న్యూఢిల్లీ: ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) చందాదారులకు శుభవార్త చెప్పింది. ముందస్తు ఉపసంహరణలకు సంబంధించి ఆటో సెటిల్‌మెంట్ పరిధిని సవరిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం రూ. లక్షగా ఉన్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచింది. అంటే రూ.5 లక్షల వరకు క్లెయిములు త్వరితగతిన సెటిల్ కానున్నాయన్నమాట. అత్యవసర సమయాల్లో క్లెయిమ్ చేసే ఈపీఎఫ్ సభ్యులకు దీనివల్ల లబ్ధి చేకూరనుందని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. కొవిడ్ సమయంలో ఆటో సెటిల్మెంట్ విధానాన్ని తొలిసారి ఈపీఎఫ్ఓ తీసుకొచ్చింది.

సాధారణ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు ఆటో ప్రాసెసింగ్ విధానాన్ని ఈపీఎఫ్ఓ తీసుకొచ్చింది. మానవ ప్రమేయం లేకుండా క్లెయిములను పరిష్కరించడమే ఆటో సెటిల్‌మెంట్ ముఖ్య ఉద్దేశం. వైద్య ఖర్చులు, వివాహం, ఉన్నత విద్య, ఇంటి కొనుగోలు కోసం ఈపీఎఫ్ ఆటో-సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని సాయంతో ఇకపై రూ.5 లక్షల వరకు మానవ ప్రమేయం లేకుండా వేగంగా క్లెయిమ్ పొందొచ్చు.

### 3-4 రోజుల్లోనే ఖాతాల్లోకి..

ఆటో సెటిల్‌మెంట్‌లో మానవ ప్రమేయం ఉండదు కాబట్టి రూ.5 లక్ష వరకు ఎలాంటి క్లెయిమ్స్ అయినా ఇట్టే పరిష్కారం అవుతాయి. ఆటో సెటిల్మెంట్ అనేది ఐటీ వ్యవస్థతో పని చేస్తుంది. అర్హత ఉండి.. కేవైసీ, బ్యాంక్ వ్యాలిడేషన్ పూర్తయినట్లయితే ఐటీ టూల్స్ పేమెంట్‌ను ఆటోమేటిక్ గా ప్రాసెస్ చేస్తాయి. దీనివల్ల క్లెయిమ్ సెటిల్మెంట్ సమయం అనేది 10 రోజుల నుంచి 3-4 రోజులకు తగ్గుతుంది. ఆటో సెటిల్మెంట్ల కారణంగా క్లెయిమ్ సెటిల్మెంట్లలో వేగం పుంజుకుంటుంది.

### ఏయే కారణాలకు?

వైద్య ఖర్చుల కోసం: ఈపీఎఫ్ చందాదారులు తమ వ్యక్తిగత లేదా కుటుంబసభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం రూల్ 68జె కింద ఈపీఎఫ్ కొంత భాగాన్ని విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకోసం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. రూల్ 68జె కింద కచ్చితంగా ఇన్ని సంవత్సరాల తర్వాతనే నగదు ఉపసంహరించుకోవాలనే నియమే మీ లేదు. ఉద్యోగి ఆరు నెలల బేసిక్ ప్లస్ డీఏ.. లేదా జమ అయిన మొత్తంలో ఉద్యోగి వాటా (వడ్డీ సహా).. ఈ రెండింటిలో ఏది తక్కువైతే అంతవరకు మాత్రమే విత్‌డ్రా చేసుకోవడానికి వీలుంటుంది. ఈపీఎఫ్ ఉపసంహరణ దరఖాస్తు కోసం డాక్టర్ సంతకం చేసిన సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది.

పెళ్లి, విద్య: రూల్ 68కె నియమం ప్రకారం.. ఉద్యోగి తన/ కుటుంబసభ్యుల పెళ్లి, పిల్లల విద్య కోసం పీఎఫ్‌లో నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే ఆ అవసరం కోసం ఈపీఎఫ్‌లో చేరి 7 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మాత్రమే విత్‌డ్రా చేయాల్సి ఉంటుంది. ఈ అవసరాల కోసం కేవలం మూడు సార్లు మాత్రమే తన పీఎఫ్ బ్యాలెన్స్‌లో 50 శాతం వరకు గరిష్ఠంగా తీసుకోవచ్చు. వివాహం కోసం డబ్బు ఉపసంహరించుకోవాలంటే ఈపీఎఫ్ సభ్యుడు ఆన్‌లైన్‌లో డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది. అదే పిల్లల చదువు కోసం అయితే సంబంధిత సర్టిఫికెట్ ఇవ్వాలి.

ఇంటి నిర్మాణం: ఇక రూల్ 68బి ప్రకారం చందాదారులు స్థలం కొనుగోలు/ ఇంటి నిర్మాణం కోసం, ఇంటి మరమ్మతుల కోసం పీఎఫ్ బ్యాలెన్స్‌లో పరిమితి మేరకు డబ్బు ఉపసంహరించుకోవచ్చు. ఈపీఎఫ్‌లో చేరి కనీసం ఐదేళ్లు పూర్తయి ఉండాలి. రెండుసార్లు మాత్రమే ఈ కారణంతో విత్‌డ్రా చేసుకోవచ్చు. మీ అవసరంపై ఉపసంహరించుకొనే మొత్తం ఆధారపడి ఉంటుంది. క్లెయిము ఫైల్ చేయడానికి ఫారం 31ని ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

# నేడు శుభాంశు రోదసియాత్ర



న్యూఢిల్లీ:భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్ర ప్రయాణ తేదీ ఖరారైంది. యాక్సియం-4 (ఏఎక్స్-4) మిషన్లో భాగంగా ఈనెల 25న ఆయన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనం కానున్నట్లు మంగళవారం నాసా ఓ ప్రకటనలో తెలిపింది. యాక్సియం-4మిషన్ ప్రయోగం 25న (బుధవారం) మధ్యాహ్నం 12:01గంటలకు (భారత కాలమానం ప్రకారం) జరగనున్నట్లు నాసా తెలిపింది. అమెరికాలో ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్లో దీన్ని ప్రయోగించనున్నట్లు వెల్లడించింది. గురువారం సాయంత్రం 4:30 (భారత కాలమానం ప్రకారం) ఐఎస్ఎస్‌తో అనుసంధాన సమయంగా పేర్కొంది.

యాక్సియం-4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ) లు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి.. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సిఉంది. అయితే, వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడింది.

భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటిస్తారు.

### ఆపరేషన్ సిందూర్‌లో పనిచేసినంత మాత్రాన..

# హత్య కేసు నుండి రక్షణ కల్పించలేం

## - కమాండో విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: వరకట్న వేధింపులతో భార్యను హత్య చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ బ్లాక్ క్యాట్ కమాండో సుప్రీం కోర్టు ఎదుట విచిత్రమైన వాదన వినిపించాడు. ఇటీవల పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కోసం తాను పని చేశానని, అందువల్ల ఈ హత్య కేసులో తనకు మినహాయింపు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరాడు.దీనిపై అసహనం వ్యక్తం చేసిన కోర్టు .. ఆ కారణంతో కేసు నుంచి రక్షణ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

నేషనల్ సెక్యూరిటీ గార్డ్లోని బ్లాక్‌క్యాట్ కమాండో యూనిట్లో పనిచేస్తున్న ఓ కమాండోపై హత్య అభియోగాలు ఉన్నాయి. వరకట్నం కోసం తన భార్యను చంపినట్లు ఆరోపణలు రావడంతో కేసు నమోదైంది.దీనిపై పంజాబ్‌లోని ఓ ట్రయల్ కోర్టు 2004లో విచారణ జరిపి ఆయనను దోషిగా తేల్చింది.10ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఎదురు దెబ్బ తగిలింది. ఇటీవల కమాండో అభ్యర్థనను తోసిపుచ్చిన ఉన్నత న్యాయస్థానం.. జైలు శిక్షను సమర్థించింది.

దీంతో ఆయన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. నేను బ్లాక్ క్యాట్ కమాండోను. ఆపరేషన్ సిందూర్లో పాల్గొన్నా. ఈ కేసులో లొంగిపోకుండా నాకు మినహాయింపు కల్పించండి అని అభ్యర్థించారు. ఆయన పిటిషన్పై విచారణ జరిపిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఆపరేషన్ సిందూర్‌లో పని చేసినంత మాత్రాన, ఇంట్లో జరిగిన దారుణ ఘటన నుంచి మీరు రక్షణ కోరలేరు. ఇది చాలా దారుణమై ఘటన. ఇందులో మీకు మినహాయింపులు కల్పించలేమని స్పష్టం చేసింది. వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. అయితే, ఇందుకు కొంత సమయం కావాలని పిటిషనర్ కోరగా.. రెండు వారాల గడువు ఇచ్చింది.

# స్వల్పంగా పెరగనున్న రైలు టికెట్ ధరలు?



న్యూఢిల్లీ: రైలు టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. దీనిపై రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటిఫికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# అరిగిన టైర్లు.. పాత సాఫ్ట్‌వేర్

- విమానయాన సంస్థల్లో లోపాలు
- డీజీసీఏ తనిఖీల్లో బయటపడ్డ వైనం



న్యూఢిల్లీ: గత నెలలో ఎయిరిండియా విమాన ప్రమాదంతో అప్రమత్తమైన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) దేశంలోని ప్రధాన విమానాశ్రయాలను ఇటీవల పరిశీలించింది. ఈ క్రమంలోనే విమానయాన వ్యవస్థల్లో అనేక లోపాలున్నాయని గుర్తించినట్లు తెలిపింది. విమానాలు, రన్‌వేల్లో లోపాలు వంటివీ ఇందులో ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపింది. డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలోని రెండు బృందాలు ఇటీవల ఢిల్లీ, ముంబయి సహా దేశంలోని ఆయా ప్రధాన విమానాశ్రయాల్లో సమగ్ర పరిశీలనలు నిర్వహించాయి. ఫ్లయిట్ ఆపరేషన్స్, ర్యాంప్ సేఫ్టీ, ఏయిర్ ట్రాఫిక్ కంట్రోల్, కమ్యూనికేషన్, నేవిగేషన్ సిస్టమ్స్, ప్రీ- ఫ్లయిట్ మెడికల్ ఎవాల్యూయేషన్స్, తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించాయి.

ఓ ఎయిర్‌పోర్టులో అరిగిపోయిన టైర్ల కారణంగా ఓ దేశీయ విమానం నిలిచిపోయినట్లు అధికారులు గుర్తించారు. విమానాల్లో లోపాలు అనేకసార్లు పునరావృతమైన కేసులు వెలుగుచూశాయని డీజీసీఏ తెలిపింది. ఒక చోట సిమ్యులేటర్.. విమానం కాన్ఫిగరేషన్‌తో సరిపోలడం లేదని, సాఫ్ట్‌వేర్ ప్రస్తుత వెర్షన్ అప్‌డేట్‌గా లేదని గుర్తించినట్లు వెల్లడించింది. పకడ్బందీ పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంలో లోపాలను ఇవి సూచిస్తున్నాయని పేర్కొంది. లోపాలు వెలుగుచూసిన విమానయాన సంస్థలు, ఇతరవాటి వివరాలు డీజీసీఏ వెల్లడించలేదు. అయితే.. దిద్దుబాటు చర్యలు తీసుకునేలా సంబంధిత లోపాల గురించి సమాచారం అందించామని తెలిపింది.

# బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది

## - కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



పుణె: అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానం బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషణ నిమిత్తం అమెరికా పంపించారనే వార్తలను కేంద్ర పౌరవిమాన యాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టి పారేశారు. ఫిక్కీ కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ - 2025కు హాజరైన రామ్మోహన్‌నాయుడు మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్‌బాక్స్ ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని స్పష్టం చేశారు. దాంట్లోని డేటా విశ్లేషణ&ఉ ఎంత సమయం పట్టొచ్చనే ప్రశ్నకుస్పందిస్తూ..'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తుచేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించిన తరువాతే స్పష్టం వస్తుందన్నారు.



# ఎక్కడి క్షపణులక్కడే!!

## ముగిసిన ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం

- సోషల్ మీడియా ట్రూత్‌లో ముందే ప్రకటించిన ట్రంప్
- కాల్పుల విరమణకు ఇరు దేశాలూ ఓకేనంటూ పోస్టు
- ట్రంప్ ప్రకటనకు తొలుత నో చెప్పిన టెహ్రాన్..
- అలాంటి ఒప్పందం జరగలేదంటూ కొన్ని గంటలపాటు ట్విస్ట్
- చివరకు.. కాల్పుల విరమణ మొదలైదంటూ ప్రకటన
- సీజ్‌ఫైర్‌కు అంగీకరిస్తున్నామన్న ఇజ్రాయెల్ పీఎం నెతన్యాహు
- ట్రంప్ ప్రకటన తరువాతా ఇరు దేశాల క్షిపణి దాడులు..
- పైలెట్లను వెనక్కి పిలిపించండి: ఇజ్రాయెల్‌పై ట్రంప్ ఫైర్
- అమెరికా దాడులే.. ప్రమాదకరమైన మలుపు: గుటెరస్
- యుద్ధాన్ని నిరసిస్తూ.. యూఎస్‌లో టంప్ వ్యతిరేక ప్రదర్శనలు
- ఫైనల్‌గా.. పశ్చిమాసియాలో తెరిపిచ్చిన బాంబుల మోత

ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులుగా క్షిపణులతో దాడులు చేసుకుంటున్న ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. ఈమేరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం వేకువ జామున 3.32 (భారత కాలమానం) గంటలకు పోస్టు చేశారు. దీంతో 12 రోజులుగా జరుగుతున్న యుద్ధానికి ముగింపు దొరికినట్టయ్యింది. "అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందుకోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగివుంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

### కాల్పుల విరమణ మొదలైంది: ఇరాన్

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమయంలోనూ ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్టు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. "కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు" అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్టులో రాసుకొచ్చారు. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే దాన్నీ అందులో వివరించారు. "ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటలు తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత (అమెరికా కాలమానం ప్రకారం) ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలనుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలు పెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి" అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకూ టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్షిబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించాయని చెబుతూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

ఇదిలావుంటే, అణు కార్యక్రమంలో ఇరాన్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. అత్యంత కీలకమైన శాస్త్రవేత్త సయ్యద్ మహమ్మద్ రెజా సిద్ధఘీ సాబెర్ ఇజ్రాయెల్ దాడిలో మృతిచెందాడు. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వరంగ మీడియా వెల్లడించింది. ఆయన ఉత్తర ఇరాన్‌లోని ఆస్తనేహ్ యె అష్రాఫియాలోని తల్లిదండ్రుల ఇంట్లో ఉండగా దాడి జరిగింది. కొన్నాళ్ల క్రితమే మహ్మద్ 17 ఏళ్ల కుమారుడు కూడా ఇజ్రాయెల్ దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. కొన్నేళ్ల క్రితమే సయ్యద్ మహమ్మద్ రెజాను అమెరికా ఆంక్షల జాబితాలో చేర్చింది. ఇరాన్‌కు చెందిన ఆర్గనైజేషన్ ఆఫ్ డిఫెన్స్ ఇన్నోవేషన్ రీసెర్చ్‌కు చెందిన షహిద్ కరీమి గ్రూప్‌నకు అధిపతి. ఇది పేలుడు పదార్థాలకు సంబంధించిన ప్రాజెక్టులు చేస్తుంది. దీంతోపాటు ఆయన న్యూక్లియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరికరాల తయారీ ప్రాజెక్టులో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇటీవల ఇరాన్‌లోని ఇస్ఫహాన్, ఫోర్డో,

- (మిగతా వివరాలు 16లో)





# ఎక్కడి క్షిపణులక్కడే!!



(15వ పేజీ తరువాయి)

నతాంజ్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని భారీఎత్తున అమెరికా దాడులు చేసింది. 14 బంకర్ బస్టర్ బాంబులను వాడటంతో ఈ కేంద్రాల్లో చాలావరకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిందని అమెరికా చెబుతోంది. ఈ సమయంలో మరో కీలక అణు శాస్త్రవేత్త ప్రాణాలు కోల్పోవడం టెహ్రాన్‌కు ఎదురుదెబ్బగా మారింది.

## అంగీకరిస్తున్నాం: నెతన్యాహు

టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలుపెట్టగా.. సీజ్‌ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు. "ఆపరేషన్ రైజింగ్ లయన్" అన్ని లక్ష్యాలను ఇజ్రాయెల్ సాధించింది. ప్రత్యర్థి (ఇరాన్) నుంచి పొంచి ఉన్న రెండు ప్రధాన ముప్పులను (అణు, బాలిస్టిక్ క్షిపణులు) తొలగించాం. ఆపరేషన్ లో భాగంగా టెహ్రాన్ గగనతలాన్ని ఐడీఎఫ్ పూర్తిగా తమ అధీనంలోకి తీసుకోగలిగింది. ఆ దేశ మిలిటరీ నాయకత్వాన్ని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఇరాన్ ప్రభుత్వానికి చెందిన డజన్లకొద్దీ ప్రాంతాలను ధ్వంసం చేసింది. మరో సీనియర్ అణు శాస్త్రవేత్తనూ హత మార్చింది. టెహ్రాన్ గుండెను ముక్కలు చేసింది" అని ఇజ్రాయెల్ పీఎంఓ కార్యాలయం ఆ ప్రకటనలో వెల్లడించింది. "ఇజ్రాయెల్‌కు రక్షణపరంగా సహ కారం అందించడమే గాక.. రణరంగంలోకి స్వయంగా అడుగుపెట్టి ఇరాన్‌నుంచి పొంచివున్న అణు ముప్పును తొలగించడంలో సాయం చేసిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు



తెలియజేస్తున్నాం. లక్ష్యాలు నెరవేరడంతోపాటు ట్రంప్ చేసిన సమన్వయంతో ద్వైపాక్షిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రతిపాదనను మేం పూర్తిగా అంగీకరిస్తున్నాం" అని నెతన్యాహు ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతిచర్య మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్‌ను హెచ్చరించింది.

అయితే, ఒప్పందం కుదిరిన రెండు గంటలకే తమ గగనతలంపైకి ఇరాన్‌నుంచి బాలిస్టిక్ క్షిపణులు రెండు దూసుకొచ్చాయని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఈనేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ఆదేశించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్‌పై గట్టిగా స్పందించాలని తాను ఐడీఎఫ్‌కు ఆదేశించానని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. టెహ్రాన్‌కు అతి ముఖ్యమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని పేర్కొన్నట్లు వెల్లడించారు. కాగా.. కాల్పుల విరమణకు అంగీకరించినా.. ఇరాన్‌నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని టెల్‌అవీవ్ రక్షణాధికారి ఈ దాడులకు ముందు వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

## పైలెట్లను వెనక్కి పిలవండి:
### ఇజ్రాయెల్‌పై ట్రంప్ సీరియస్

ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య కొనసాగుతున్న దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కుదిరినప్పటికీ ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకోవడాన్ని తప్పుపట్టారు. ఇరాన్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణను ఉల్లంఘించాయన్నారు. ఈక్రమంలో తక్షణమే పైలట్లను వెనక్కి రప్పించాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. 'ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే. ద

మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి' అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ తరపున ఇరాన్‌పై ఇటీవల దాడులు చేసిన ట్రంప్.. గత రెండువారాల్లో మిత్రదేశానికి ఇలా సూటి హెచ్చరికలు చేయడం ఇదే తొలిసారి. ది హేగ్‌లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాలు పరస్పరం మళ్ళీ దాడులు చేసుకున్న విషయాన్ని ధ్రువీకరించారు. "ఇరాన్తో పాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్యపట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి. అదే నేను కోరుకుంటున్నా" అని స్పష్టం చేశారు. కొన్ని గంటలకే ట్రంప్ మరో ప్రకటన విడుదల చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయబోదన్నారు. అన్ని విమానాలు తిరిగి వెనక్కి వచ్చేస్తాయన్నారు. కాల్పుల విరమణ కొనసాగుతోందని.. ఎవ్వరికీ గాయాలు కాలేదన్నారు. ఇరాన్ ఎప్పటికీ అణు కేంద్రాలను పునర్నిర్మించుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు.

## అమెరికా దాడులు..
## ప్రమాదకరమైన మలుపు: గుటెరస్

ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడులు చేయడం పశ్చిమాసియాలో ప్రమాదకరమైన మలుపని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. 15 సభ్యదేశాలు ఇందులో పాల్గొన్నాయి. గుటెరస్ మాట్లాడుతూ.. "పశ్చిమాసియాలో దాడుల్ని నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నా. ఈ పోరాటాన్ని ఆపడానికి అంతర్జాతీయ సమాజం నిర్ణయాత్మకంగా వ్యవహరించాలి. శాంతిభద్రతలకు మూలస్తంభమైన అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ఇరాన్ గౌరవించాలి. ఈ సందర్భంగా అన్ని దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నా. మనం శాంతిని వదులుకోలేము, వదులుకోకూడదు" అని పిలుపునిచ్చారు.

## ఇరాన్‌పై దాడికి వ్యతిరేకంగా నినాదాలు

ఇరాన్‌లోని మూడు అణుస్థావరాలపై అమెరికా దాడులు చేయడాన్ని నిరసిస్తూ అగ్రరాజ్యంలోని పలు నగరాల్లో ఆందోళనకారులు ప్రదర్శనలు చేపట్టారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ వద్ద, వాషింగ్టన్‌లో శ్వేతసౌధం ఎదుట, బోస్టన్, షికాగోలలో కూడా పౌరులు ఆదివారం పెద్దఎత్తున వీధుల్లోకి వచ్చి యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్ ఇరాన్' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. ఇరాన్‌పై యుద్ధాన్ని ఆపాలని, ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వకూడదని ఆందోళనకారులు ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో అమెరికావ్యాప్తంగా పలు నగరాల్లో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. కీలకమైన ప్రాంతాల్లో భద్రత పెంచింది.





## సింధు జలాలివ్వకుంటే యుద్ధమే: బిలావల్ భుట్టో

సింధు జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీ) కింద తమకు నీటివాటా ఇచ్చేందుకు భారత్ నిరాకరిస్తే తమ దేశం యుద్ధానికి వెళ్తుందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ హెచ్చరించారు. ఒప్పందాన్ని నిలిపివేయా లనే భారత్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. జలాలను న్యాయంగా తమతోపంచుకోకపోతే తాము సింధు పరీవాహక ప్రాంతంలోని ఆరు నదుల నుంచి నీటిని తీసుకుంటామన్నారు. ఐడబ్ల్యూటీ ఇప్పటికీ అమలులో ఉందన్నారు. ఉగ్రవాద నిరోధక ప్రయ త్నాల్లో చర్చలు, సహకారం ప్రాముఖ్యాన్ని ప్రస్తా వించారు.పాకిస్థాన్‌తో చర్చలకు భారత్ నిరాకరిస్తే, ఉగ్రవాదంపై సమన్వయం లేకపోతే, రెండు దేశా లలో హింస మరింత తీవ్రమవుతుం దని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని భారత్ ఓ ఆయుధంగా ఉపయోగి స్తోందని విమ ర్శించారు. కాశ్మీర్ సమస్యను ప్రపంచ వేదికపై లేవనెత్తడంలో పాకిస్థాన్ విజయం సాధించిందని, కశ్మీర్‌పై మధ్య వర్తిత్వానికి అనుకూలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారని అన్నారు.

## బ్లో అప్

నభా నటేష్



## లవ్ రూమర్స్‌పై
# త్రిష పోస్టు


ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్ డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టా వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. త్రిష పెళ్లి విషయంలో గతంలో పలుమార్లు రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు ఆమె వాటిని ఖండిస్తూనే ఉన్నారు. తన దృష్టి ప్రస్తుతానికి నటనపైనే ఉందని, ఒకవేళ వివాహబంధంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకుంటే తప్పకుండా ఆ



విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తామని ఓ సందర్భంలో తెలిపారు. కెరీర్ ప్రారంభించి 20 ఏళ్లు పైగానే అవుతున్నా ఇప్పటికీ హీరోయిన్‌గా సత్తా చాటుతున్నారు త్రిష. ఈ ఏడాది ఇప్పటికే 'ఐడెంటిటీ', 'గుడ్ బ్యాడ్ అగ్లీ', 'విదాముయార్చి' (పట్టుదల), 'థగ్ లైఫ్' చిత్రాలతో ప్రేక్షకులను పలకరించారు. చిరంజీవి 'విశ్వంభర, సూర్య 'కరుప్పు' చిత్రాల్లో త్రిషే హీరోయిన్.

# మనసులోనే మెచ్చుకుంటాను..

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పోస్టు పెడుతుంటారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్. తన కుమారుడు అభిషేక్ బచ్చన్‌ను సోషల్ మీడియాలో ప్రశంసించడం కొత్తేమీ కాదు. తరచూ అభిషేక్ సినిమాలపై, అతడి నటనపై పోస్ట్ పెడుతుంటారు. అయితే ఈ విషయంలో అమితాబ్ కొన్ని విమర్శలు ఎదుర్కొంటున్నారు. కుమారుడిని ప్రశంసించినట్లు జయాబచ్చన్, ఐశ్వర్యారాయ్‌ని ఎందుకు ప్రశంసించరని కొందరు ఆయన్ని ట్రోల్ చేశారు. తాజాగా ఇదే ప్రశ్నను ఓ అభిమాని అడగ్గా.. బిగ్ బీ దానికి సమాధానమిచ్చారు. "నిజమే.. నేను అభిషేక్‌ను ఎప్పుడూ ప్రశంసిస్తూనే ఉంటాను. అలాగే నా భార్య జయాబచ్చన్, కోడలు ఐశ్వర్యను కూడా ప్రశంసిస్తాను. కాకపోతే వారిని మనసులోనే మెచ్చుకుంటుంటాను. అది నాకు మహిళలపై ఉన్న గౌరవం" అని రిప్లై పెట్టారు. అభిషేక్‌కు అందరిపైనా ప్రేమ, గౌరవం ఎక్కువని బిగ్ బీ తెలిపారు. ఇక మరో యూజర్ అమితాబ్‌ను జల్సావద్ద కలవడానికి వచ్చే అభిమానులను అవమానించడానికి ప్రయత్నించగా ఆయన ఆ ట్రోల్‌కు కూడా సమాధానమిచ్చారు. వారంతా నిరుద్యోగులని, అందుకే జల్సా వద్దకు వచ్చి ఎదురుచూస్తుంటారని ఆ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అలాంటప్పుడు మీరు వారికి ఉద్యోగమివ్వండి. అయినా వారు నా ప్రేమలో గొప్ప ఉన్నతోద్యోగులే' అని స్పందించారు. ఇక అభిషేక్ కనిపించిన చివరి చిత్రం 'హౌస్‌ఫుల్ 5'. అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమాలో రితేశ్ దేశ్‌ముఖ్, జాక్వలిన్ ఫెర్నాండేజ్, సంజయ్‌దత్, జాకీ ష్రాఫ్



తదితరులు కీలక పాత్రలు పోషించారు. తరుణ్ దర్శకత్వంలో కామెడీ ఎంటర్టైనర్‌గా రూపొందింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ స్పందనను సొంతం చేసుకుంది. దీనిలో అభిషేక్ నటనను ప్రశంసిస్తూ అమితాబ్ పోస్ట్ పెట్టారు.

# కంటెంట్‌పైనే కొండంత నమ్మకం



ప్రస్తుతం టాలీవుడ్‌నుంచి మేకర్స్ రిలీజ్‌కి తీసుకొస్తున్న అవైటెడ్ చిత్రాల్లో ఈ వారం థియేటర్స్‌లో ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధంగావున్న భారీ పాన్ ఇండియా మల్టీస్టారర్ చిత్రవమ్ "కన్నప్ప". మంచు విష్ణు హీరోగా నటించిన ఈ సినిమా విషయంలో ఓ టాక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి బిజినెస్ పరంగా కొన్ని కామెంట్స్ విస్తృతంగా వినిపిస్తున్నాయి. దాదాపు ఓన్ రిలీజ్‌లోనే ఈ సినిమా వస్తుందని, అలాగే ఓటిటి డీల్‌పరంగా కూడా కాలేదని తెలిసిందే. అయితే వీటిని కొందరు వేరేలా ప్రొజెక్ట్ చేస్తున్నారు కానీ నిజానికి మేకర్స్ అనుకున్న రేంజ్ రేట్ రాని కారణంగా మాత్రమే ఈ సినిమా ఓన్ రిలీజ్ ఇంకా ఓటిటి డీల్ని లాక్ చేసుకోలేదని తెలియకపోవచ్చు. ఆ మధ్య విష్ణు కూడా ఓటిటి డీల్‌కి ఒక రేట్ తాను చెప్తే ఓటిటి వారు ఇంకో రేట్ చెప్పారు. సినిమా రిలీజ్ అయ్యి హిట్ అయితే తాను చెప్పిన మొత్తం ఇస్తామని చెప్పారని, నేను ఆ మొత్తం రెడీ చేసుకోండి అని చెప్పానని తెలిపాడు. మరి ఇదే థియేట్రికల్‌గా కూడా అని చెప్పొచ్చు. వీటితో కంటెంట్ పరంగా ఎంత నమ్మకంగా ఉన్నారనేది అర్థం చేసుకోవచ్చు. ఆల్రెడీ ట్రైలర్‌కి మంచి టాక్ వచ్చింది. సో థియేటర్స్‌లో రిలీజ్ అయ్యాక అన్నీ వర్కౌట్ అయితే కన్నప్ప సాలిడ్ వసూళ్లు అందుకోవడం గ్యారెంటీ అని చెప్పాలి.

# జ్యుడీషియల్ కస్టడీకి నటుడు శ్రీరామ్



డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్‌ను చెన్నై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా కేసుపై పోలీసులు ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ విచారణ జరిపారు. అనంతరం చెన్నై కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయస్థానం అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. విచారణ సమయంలో నటుడు శ్రీకాంత్‌కు మాదక ద్రవ్యాల నెట్వర్క్‌తో ప్రమేయమున్నట్లు పోలీసులు ఆధారాలు గుర్తించి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. చెన్నై నుంగంబాక్కంలో గత నెల ఓ బార్లో చోటుచేసుకున్న ఘర్షణకు సంబంధించి మైలాపూర్‌కు చెందిన అన్నాడీఎంకే నాయకులు ప్రసాద్, అజయ్ వాండైయార్‌తో పాటు పలువురిని పోలీసులు సోమవారం అరెస్టు చేసి విచారించారు. వీరు మత్తు పదార్థాలు వాడినట్లు ఫిర్యాదులు రావడంతో ఎవరినుంచి కొనుగోలు చేశారని, ఎవరెవరికి సరఫరా చేశారని పోలీసులు ఆరా తీశారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు కొకైన్ సరఫరా కేసులో అరెస్టయిన ప్రదీప్కుమార్‌ను విచారించారు. ప్రదీప్ ద్వారా ప్రసాద్.. నటుడు శ్రీరామ్‌కు మత్తుపదార్థాలు సరఫరా చేసినట్టు తెలిసింది. అతడినుంచి శ్రీరామ్ కొకైన్ కొనుగోలు చేశారని, దానికి సంబంధించి నగదును ఆన్‌లైన్‌లో చెల్లించారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ విషయమై నుంగంబాక్కం పోలీసులు సోమవారం శ్రీరామ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపించగా.. మత్తు పదార్థాలు ఉపయోగించినట్టు నిర్ధారణ అయ్యింది. దాంతో వారు శ్రీరామ్‌ను అరెస్టు చేశారు. 'రోజాపూలు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు పొందారు శ్రీరామ్. 'ఒకరికి ఒకరు', 'ఆదవారి మాటలకు అర్థాలు వేరులే' 'మస్కా', 'రామ రామ కృష్ణ కృష్ణ', 'కందిరీగ', 'భలే మంచిరోజు' వంటి చిత్రాల్లో నటించారు. అలాగే 'హరికథ' వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలు పోషించారు.

# మీతో ఒక్క సెల్ఫీయేవుంది!

'కుబేర'తో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు రష్మిక. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సమీరా పాత్రలో తన నటనతో ఆకట్టుకున్నారామె. తాజాగా ఈ చిత్రంలో తన కోస్టార్ ధనుష్‌పై ఆమె ప్రశంసలు కురిపించారు. ఆయన సింప్లిసిటీని గురించి వివరిస్తూ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి. మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్నవారితోనూ ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌లో నాకోసం తెచ్చిన లడ్డూలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సాయం.. నేను ఏదైనా డైలాగు చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు.. ఇవన్నీ చిన్నచిన్న విషయాలే కావచ్చు.. కానీ, జీవితమంతా గుర్తుంటాయి" అంటూ ధనుష్ దిగిన సెల్ఫీని షేర్ చేశారు. ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కించిన క్రైమ్ డ్రామా 'కుబేర'. ధనవంతుల అత్యాశకు, పేదవాళ్ల ఆకలికి మధ్య జరిగే సంఘర్షణకు దృశ్య రూపంగా ప్రేక్షకుల ముందుకువచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది.

